బీహార్‌లో ఎన్‌డీఏ కూటమిదే

విజయం

మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు

ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ

2





# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 6 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 45 | వెల: రూ.7 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## గవర్నర్ జస్టిస్ నజీర్‌కు లా డాక్టరేట్

### అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 5 (నినాదం):** కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

## కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై

# కసరత్తు

### జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

మరోమారు కేబినెట్ కమిటీ భేటీ

చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు.** - అమరావతి, నవంబర్ 5 (నినాదం)

ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంవాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.



## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

### తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

**అమరావతి, నవంబర్ 5 (నినాదం):** ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో ..మిగతా 2లో



## దుబాయ్‌లో పెట్టుబడుల వేట

### కొనసాగుతున్న నారాయణ పర్యటన

పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ

**అమరావతి, నవంబర్ 5 (నినాదం):** ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. బుధవారం బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, ..మిగతా 2లో

## దమ్ముంటే రా..!

### అభివృద్ధిపై చర్చిద్దాం

ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, నవంబర్ 5 (నినాదం):** హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ..మిగతా 2లో



## బీజేపీలో త్వరలోనే

# బీఆర్ఎస్ విలీనం

### ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది

గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు

మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సీఎం

రేవంత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు

**హైదరాబాద్, నవంబర్ 5 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి ..మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి



### సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు

ఆలయాల్లో శైవరాధన.. కార్తీక దీపాల వెలిగింపు

**హైదరాబాద్/ విజయవాడ, నవంబర్ 5 (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, ..మిగతా 2లో

## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి షాక్

### న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమాక్రట్లు

న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ

వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ

ఇద్దరూ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే కావడం విశేషం



**న్యూయార్క్, నవంబర్ 5 (నినాదం):** అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, ..మిగతా 2లో



## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టుల హతం

**ఖమ్మం, నవంబర్ 5 (నినాదం):** ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం ..మిగతా 2లో



## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...

పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తు న్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# బీజేపీలో త్వరలోనే బీఆర్ఎస్ విలీనం

మొదటి పేజీ తరువాయి...

కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కరిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు



స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.



## బీహార్‌లో ఎన్‌డీఏ కూటమిదే విజయం

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (నినాదం):** బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్నంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

# దమ్ముంటే రా..!

మొదటి పేజీ తరువాయి...

మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్ధమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని, ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనలతోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్‌అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని




నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

మొదటి పేజీ తరువాయి...

అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి



వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి షాక్

మొదటి పేజీ తరువాయి...

భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ



## దుబాయ్‌లో పెట్టుబడుల వేట

మొదటి పేజీ తరువాయి...

అరబ్-ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశం కానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ప్లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ - ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసిబి దాడులు

### ఆరోపణలు రావడంతో మూకుమ్మడిగా సోదాలు

**అమరావతి, నవంబర్ 5 (నినాదం):** ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ




ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.

# ఎందుకింత వివక్ష..


ఫిర్యాదు చేస్తున్న స్టేషన్ సిబ్బంది..


వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాజిరెడ్డి

కింది స్థాయి ఉద్యోగులపై చీదరింపులా..!?

ఆదర్శంగా ఉండాల్సిన ఉన్నతాధికారి వేధింపులు

వివక్ష చూపిస్తూ కానిస్టేబుళ్ల మధ్య గొడవలు

తారాస్థాయికి చేరడంతో ప్రాణాలు తీసుకునేందుకు మహిళా కానిస్టేబుల్ యత్నం

ఘటనపై రాష్ట్ర అసోసియేషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు కంప్లైంట్

మేడం దగ్గర పని చేయలేమంటూ స్టేషన్ సిబ్బంది మొత్తం వినతి

జిల్లాలో హాట్ టాపిక్ గా మారిన ఎక్సైజ్ సిఐ జయశ్రీ వ్యవహారం

**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, నవంబర్5(నినాదం) :** తన కింద పనిచేసే ఉద్యోగులకు మంచి చెడులు చెప్పుతూ.. నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన సిఐ స్థాయి ఉన్నతాధికారిణి కుల వివక్ష చూపిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు. [illegible]

**అసలు ఏం జరిగిందంటే..**

[illegible]

**మేం చేయలేమంటూ సిబ్బంది మొత్తం ఫిర్యాదు..**

[illegible]

**ఆత్మహత్యాయత్నం ఘటనపై రాష్ట్ర అసోసియేషన్ సీరియస్..**

[illegible] పాటు ఇతర నాయకులు పరామర్శించారు. అనంతరం కానిస్టేబుల్ కు తగిన న్యాయం చేయాలని కోరుతూ జిల్లా ఆబ్కారీ శాఖాధికారికి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాటాడుతూ.. ఎక్సైజ్ సిఐ జయశ్రీ గతంలో పని చేసిన స్టేషన్ లో జూనియర్ అసిస్టెంట్ ను ఇదే తీరుగా వేధింపులకు గురిచేసిందని, ఆమె ఎక్కడ పనిచేసినా కింద స్థాయి సిబ్బందిని వేధించడం, వారిని మానసికంగా బాధించడం జరుగుతోందని, కానిస్టేబుల్ అఖిల ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కరీం, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.మల్సూర్, వైస్ ప్రెసిడెంట్ ఎల్. రామకృష్ణ గౌడ్, అసోసియేషన్ సభ్యులు శామ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ ఘటనపై ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారిని వివరణ కోరగా విచారణకు ఆదేశించామని, పూర్తి సమాచారం వచ్చాక తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## వేట కొడవళ్లతో
# కుటుంబంపై దాడి

ఇద్దరు పరిస్థితి విషమం

ఒక్కరికి తీవ్ర గాయాలు



**కల్వకుర్తి, నవంబర్ 5 (నినాదం) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం దారుణఘటన చోటుచేసుకుంది. అల్లుడు కుటుంబ సభ్యులపై కూతురు కుటుంబ సభ్యులు వేట కొడవళ్లతో దాడి చేసిన ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకి వెళితే కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్‌కు వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన శిరీషతో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు కూడా జన్మించాడు. కానీ వీరి వివాహానికి ముందే మల్లేష్ కు సిలార్ పల్లి గ్రామానికి చెందిన ఓయువతితో వివాహేతర సంబంధం కొనసాగుతూ వచ్చింది. అయితే ఈ విషయం పై అల్లుడు ప్రవర్తన సరిగా లేదని ప్రవర్తన మార్చుకోవాలని కూతురు కుటుంబ సభ్యులు పలుమార్లు పెద్దల సమక్షంలో ఇద్దరికీ నచ్చ చెప్పిన అల్లుడు మల్లేష్ పెడచెవిన పెట్టాడు. ఆనంతరం మూడు నెల క్రితం మల్లేష్ ఆయువతితో కలిసి వెళ్లిపోయాడు. అప్పటి నుండి కూతుర్ శిరీష తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. మూడు నెలల దాటిన అల్లుడు మల్లేష్ ఆచూకీ దొరకకపోవడంతో శిరీష కుటుంబ సభ్యులు అల్లుడు మల్లేష్ స్వగ్రామం సంజాపూర్‌కు వచ్చి అల్లుడి కుటుంబ సభ్యులైన తండ్రి జంగయ్య,తల్లి అలివేల, తమ్ముడు పరమేష్ లతో మాట్లాడుతుండగా ఇరువురి మధ్య మాట మాటా పెరిగి శిరీష కుటుంబ సభ్యులు సహనం కోల్పోయి వేట కొడవలితో జంగయ్య, అలివేల, పరమేష్‌లపై విచక్షణరహితంగా దాడి చేయడంతో వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు పోలీసుల ఆధీనంలో ఉన్నట్టు సమాచారం.






**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U65923K12010PIC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

[illegible]

| క్ర. సం. | ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీత పేరు మరియు ఋణ ఖాతా నెంబర్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | ముంజ లచ్చయ్య, ముంజ సరోజన, ముంజ చంద్రశేఖర్/ NHL01110012139 / తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్ కోడ్-505467, ఎస్ఆర్ఓ తిమ్మాపూర్ యొక్క రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 39/2007, ఐఎన్, తేది: 09.01.2007 ప్రకారం పొందిన, కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు తిమ్మాపూర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, సుందరగిరి గ్రామ పంచాయతీ పరిధిలో సుందరగిరి గ్రామంలోని సుందరగిరి నివాస ప్రాంతంలో సర్వే నెం. 177 వద్ద గల ఆస్తి యొక్క 471.6 చ.అ.ల బిల్టప్ ఏరియా గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు మరియు మొత్తం 363.00 చ.గ.లు లేదా 3267.00 చ.అ.ల విస్తీర్ణము గల పెన్ ప్లాట్ ఏరియా, ఇ.నెం. 6-83 గల ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావత్తు, సరిహద్దులు: తూర్పు: దేవులపల్లి కృష్ణమూర్తి ఇల్లు, పడమర: గొట్టిపర్తి కిష్టయ్య భూమి, దక్షిణం: అంజయ్య యొక్క బాకం భూమి, ఉత్తరం: 12 దారి. | 11-08-2025 & Rs.234606/- | 01-11-2025 |

తేది: 06.11.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ దేపల్లి కృష్ణయ్య తండ్రి పెంటయ్య (ఋణగ్రహీత), 2. శ్రీమతి అలివేల దేపల్లి భర్త డి. కృష్ణయ్య (సహ-ఋణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-51, పోలేపల్లి గ్రామం, జడ్చర్ల పట్టణం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509301. ఋణ ఖాతా నెంబరు. AP/HDB/MBNR/A000001072. | 23/07/2025 రూ. 14,50,000/- | 31-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల టౌన్, పోలేపల్లి గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 03, 225.00 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-51తో ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: కావలి వెంకటేష్ ఇల్లు, తూర్పు: దేపల్లి నర్సింహులు ఇల్లు & రోడ్డు, పడమర: జిపి రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ఋణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 2 | 1. శ్రీ దినేష్ కుమార్ ఎస్ (ఋణగ్రహీత), 2. శ్రీ ఈదన్న యన్ననోళ్ల (సహ-ఋణగ్రహీత), 3. శ్రీమతి లక్ష్మమ్మ యల్లనోళ్ల (సహ-ఋణగ్రహీత), అందరి నివాసం: ఇంటి నెం. 5-192, అంబేద్కర్ నగర్, మఠల్ టౌన్, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509208. ఋణ ఖాతా నెంబరు. AP/MHB/DVKD/A000000001. | 23/07/2025 రూ. 10,50,000/- | 31-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ-509208, నారాయణపేట జిల్లా, మక్తల్ టౌన్, అంబేద్కర్ నగర్ వద్ద సర్వే నెం. 280లో ఉన్న ఇంటి నెం. 5-192తో ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 10 అడుగుల రోడ్డు & కటిక సంధిజి ఇల్లు, దక్షిణం: రోడ్డు & గొల్లపల్లి సౌరప్ప ఇల్లు, తూర్పు: సర్వే నెం. 280, పడమర: 10 అడుగుల రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ఋణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 3 | 1. శ్రీ భాషప్ప వద్దె తండ్రి రాంచందర్ (ఋణగ్రహీత), 2. శ్రీమతి మహేశ్వరి వద్దే (సహ-ఋణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 7-15, జక్లియార్ గ్రామం, మక్తల్ టౌన్, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509353. ఋణ ఖాతా నెంబరు. AP/HDB/MBNR/A000000733. | 17/06/2025 రూ. 12,02,635/- | 03-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ-509353, నారాయణపేట జిల్లా, మక్తల్ మం॥, కచ్వార్ గ్రా॥ వద్ద సర్వే నెం. 3/బి/సి లో 605.00 చ॥గ॥ల విస్తీర్ణముతో కొత్తగా నిర్మిస్తున్న గ్రౌండ్ మరియు పై అంతస్తుల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: వెంకటప్ప ఇల్లు, తూర్పు: హైదరాబాద్ నుండి రాయిచూరు రోడ్డు, పడమర: మిగిలిన భూమి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ఋణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 06.11.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) సిండికేట్ Syndicate

రీజినల్ ఆఫీస్ - ఆపరేషన్ సెక్షన్, రీజినల్ ఆఫీస్
హైదరాబాద్ సౌత్,
ఇ-మెయిల్ : oprrohyd3@canarabank.com
మొబైల్ నం. +91 7382602979

**లాకర్లు తెరుచుటకొరకు బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సంబంధించిన వ్యక్తులందరికీ మరియు సాధారణ ప్రజానీకానికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్కొన్న వ్యక్తి/లు కెనరా బ్యాంక్ యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్‌లలో (ఇ-సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్‌లతో సహా) సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయాలు వినియోగించుకున్నారు. లాకర్ అద్దె యొక్క బకాయిలు చెల్లించమని కోరుతూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి అందుబాటులో ఉన్న చిరునామాకు లాకర్ అద్దెకు తీసుకున్న వారికి/ ఎల్ఓఎ లకు రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ (ఎడి)తో ఇప్పటికే వ్యక్తిగత లేఖలు/ నోటీసులు సంబంధిత బ్రాంచ్‌లచే పంపబడినవి. ఈ నోటీసులు ఇచ్చినప్పటికీ లాకర్ అద్దెకు తీసుకున్న వారు/ ఎల్ఓఎ లు బ్రాంచ్‌ను సంప్రదించలేదు. మరియు లాకర్ అద్దె బకాయిలను చెల్లించలేదు.
దిగువ తెలిపిన లాకర్ అద్దెకు తీసుకున్న వారు మరియు చట్టబద్ధ వారసులు దీనిని తుది నోటీసుగా పరిగణించవలెను మరియు ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 30 రోజుల్లోగా అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలెను మరియు లాకర్ అద్దె బకాయిలను చెల్లించవలెను. విఫలమైనచో సంబంధిత అద్దెకు తీసుకున్న వారు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/ వారసుల వ్యయం మరియు ఏకైక నష్టపూచిపై తదుపరి ఎటువంటి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంకు వారు లాకర్లను బలవంతంగా తెరిచెదరని తెలియజేయడమైనది.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు/ సంప్రదించు నెంబరు | లాకర్ నం./ లాకర్ భక్స్ | లాకర్ అద్దె బకాయిలు రూ. | లాకర్ అద్దెకు తీసుకున్న వారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 106 (123006643624) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17,464.00 | పి. పుష్పా భర్త పి. మాధవ్ రెడ్డి, ఇం.నెం 4 61 దేవర్ యంజాల్, హకీంపేట్ దగ్గర, సికింద్రాబాద్-500014 |
| 2 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 7 (123006649032) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 15,788.00 | వంశీ కృష్ణ ఎన్. తండ్రి శ్రీ మహేందర్ రావు ఎన్. ఫ్లాట్ నం. 401, ప్రకృతి రెసిడెన్సీ, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ జీడిమెట్ల 500055. |
| 3 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 22 (30206010000288) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17,259.00 | లలితా దేవి జె.ఎల్. ఇం.నం. 16/42 రాంనగర్, వెంకటాపురం అల్వాల్ సికింద్రాబాద్ 500010. |
| 4 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 87(30206010000794) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17,464.00 | సూరి బాబు వై, ఇం.నెం 266, పిఒ తూముకుంట, హకింపేట్ సికింద్రాబాద్ 500014. |
| 5 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 123 (30206010002427) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 16,565.00 | ఎ. వేణు, సురభి అపార్ట్‌మెంట్స్, ఎస్‌జి-3. ఇం.నం.1-15/3 95/4, న్యూ భాకారం క్రాస్ రోడ్ హిమాయత్‌నగర్ హైదరాబాద్ 500029. |
| 6 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 267 (30206020000076) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 34,928.00 | పి మధు సూదన్ రెడ్డి, ఇం. నెం 9-1-41-10, అస్మాత్‌పేట్/ పిహెచ్ యూఎస్ 001 302 345 2815, ఒల్డ్ బోవెన్‌పల్లి- 98660 52000 |
| 7 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 288 (30206020000250) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 33,547.18 | సత్యనారాయణ వెదురుముడి, 69 భారతి నగర్, టెంపుల్ అల్వాల్, సికింద్రాబాద్ 500010. |
| 8 | అల్వాల్ బ్రాంచ్ డిపి కోడ్:13020/ ఎంఒబి- 7046462858 | 270 (30206020000283) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 34,928.00 | రవీంద్ర. కాలవ, ఫ్లాట్ నం.405, ఎం/ఎస్ ఎసికెవై స్కాపర్స్, ఇం.నం. 7-1-619/ఎ, అమీర్‌పేట్, హైదరాబాద్ తెలంగాణా 500014. |
| 9 | సీతారాంబాగ్ బ్రాంచ్ (13011) ఎంఒబి నం. - 9440905009 | 94 (30116010001462) గత 7సం॥గా పనిచేయని ఖాతా | 8024.00 | అజాన్ బక్ష్, ఇం.నం.1 2 2 717/1/75/1 సప్తగిరికాలనీ హైదరాబాద్ 500028. |
| 10 | సీతారాంబాగ్ బ్రాంచ్ (13011) ఎంఒబి నం. - 9440905009 | 37 (30116010001071) గత 7సం॥గా పనిచేయని ఖాతా | 8004.00 | మహ్మద్ ఉస్మాన్, తండ్రి మహ్మద్ హిడియాత్ ఇం నెం 11-1-323 అగాపురా-500001 |
| 11 | సీతారాంబాగ్ బ్రాంచ్ (13011) ఎంఒబి నం. - 9440905009 | 47 (30116010001313) గత 7సం॥గా పనిచేయని ఖాతా | 8024.00 | నిఖత్ సుల్తానా, 14 1 415 న్యూ ఆగాపూర్ హైదరాబాద్ -500001 |
| 12 | సీతారాంబాగ్ బ్రాంచ్ (13011) ఎంఒబి నం. - 9440905009 | 58 (30116010000123) గత 7సం॥గా పనిచేయని ఖాతా | 11813.00 | మునవర్ నస్రీన్, 11-1-313 దారుస్ సలామ్ రోడ్డు ఘఫూర్ హైదరాబాద్ -500001 |
| 13 | సీతారాంబాగ్ బ్రాంచ్ (13011) ఎంఒబి నం. - 9440905009 | 46 (30116010000789) గత 7సం॥గా పనిచేయని ఖాతా | 12744.00 | నవీద్ ఎఫ్ వి, 17-3-116 యాకుత్‌పూర కాలనీ హైదరాబాద్ 500001. |
| 14 | పోచారం బ్రాంచ్ (3003) / ఎంఒబి నం. - 7382932248 | 44 (123003639499) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 8729.00 | వేముల శంకర్ గౌడ్, తండ్రి వేముల బిక్షపతి 1-124 ఘనపూర్ విలేజ్ ఎదులాబాద్ ఘట్‌కేసర్ రంగారెడ్డి జిల్లా - 501301. |
| 15 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 201 (123006508070) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 16439.00 | బి ఈశ్వర్‌లాల్, 18-7-762/ఎ ఆయోధ్యా నగర్ హైదరాబాద్ 500002 |
| 16 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 148 (30026010000513) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | ఫజల్ హక్కానీ, 22-1-45/6/1 జాయ్‌బాగ్ పార్క్ ఎదురుగా దారుషిఫా హైదరాబాద్ 500024 |
| 17 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 427 (123006501351) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | ఖతీజా సుల్తానా, 21.1.678 ఉర్దూషరీఫ్ పత్తర్‌గట్టి 500002 |
| 18 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 334 (123006506164) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 16170.00 | కుర్షీద్‌అహ్మద్, 17-8-478/8 షా కాలనీ రబీర్‌పూర 500002 |
| 19 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 41 (30026010000846) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | లతా అగర్వాల్, భర్త ఆనంద్ ప్రకాష్ ఎజి 21-7-599 హైదరాబాద్ 560002 |
| 20 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 68 (123006511058) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | ఎండి నిజాముద్దీన్, 23.2.107 మొఘుల్‌పుర హైదరాబాద్ 500002 |
| 21 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 178 (30026010000938) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | మీర్ లియాఖత్ అలీ, 23-2-151/4 మొగల్‌పురా హైదరాబాద్ 500002 |
| 22 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 511 (123006452890) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | మహ్మద్ అరిఫ్ తవక్కల్, ఇం. నెం 13-4-101/1, 9నం కిషన్ బాగ్ హైదరాబాద్ - 500064 000000 |
| 23 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 92 (30026010000643) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 15646.00 | శ్రీమతి మునీర్ ఫాతిమా, పి.ఒ.బాక్స్ నెం 17 అబుదాబి యూఎఇ నివాసం. 22-1-978 నూర్ ఖాన్ బజార్ హైదరాబాద్-500002. |
| 24 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 40 (30026010000079) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | రాజేంద్ర కుమార్ గుప్తా, 21-6-72 ఫటక్ చర్మమాన్ హైదరాబాద్ 500002. |
| 25 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 117 (30026030000065) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 61124.00 | ఎస్ ఎం అలీ హుస్సేన్‌మీర్జా, ఇం.నం. 23-1-955 మొఘల్‌పురా హైదరాబాద్ 500002 |
| 26 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 3 (123006485300) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | శైలేష్ కుమార్, 21.7.178 చార్ కమాన్ హైదరాబాద్ 500002 |
| 27 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 374 (123006492421) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 16255.00 | సయ్యద్ ఉన్నీసా బేగం, కేరాఫ్ పత్తర్‌గట్టి హైదరాబాద్ హైదరాబాద్ 500002. |
| 28 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 20 (30026010007788) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | షాఫియా రణగూన్ వాలా, ఇం.నం. 20-4-973/5 ఖానా బాగ్ చౌక్ చార్మినార్ హైదరాబాద్ 560002. |
| 29 | హైదరాబాద్ పత్తర్‌గట్టి (0608)/ ఎంఒబి నం. - 7382932242 | 71 (30026010000532) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | విజయ్ కుమార్, 21-1-649 రికాబ్ గంజ్ హైదరాబాద్ 560002 |
| 30 | హైదరాబాద్ మౌలాలి (13028) / ఎంఒబి నం. - 8328136082 | 65 (123000132113) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | బి దేవేందర్ రాజు, నగరం, హైదరాబాద్ హైదరాబాద్ 500062. |
| 31 | హైదరాబాద్ మౌలాలి (13028) / ఎంఒబి నం. - 8328136082 | 3 (30286010000297) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | వెంకట రమణ జే. 40-71/16 రాఘవేంద్ర నగర్ మౌలాలి 500040. |
| 32 | హైదరాబాద్ కాంచన్‌భాగ్ (1849) / ఎంఒబి నం. - 9972063052 | 35 (123006223892) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 17464.00 | ఎస్. రంగనాథ్ అండ్ రాన్, ఎ/8 బాలాజీ దర్శన్, పాతుర్తి రోడ్, నామ్‌దేవ్ పాటిల్ వాడి, డోంబివ్లి ఈస్ట్ 400001. లోకల్ చిరునామ. ఎస్ రంగనాథ్, 110, సైంటిస్ట్ హాస్టల్, డిఫెన్స్ ఎల్‌ఎబి క్వార్టర్స్, కాంచన్‌బాగ్, హైదరాబాద్. |
| 33 | సైనిక్‌పూరి కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (13063) /ఎంఒబి నం.-9440905050 | 197 (30636020000705) 3 సం॥పైగా ఉన్న బకాయిలు | 31726.00 | ఎం సౌమ్య, ఇం.నం. 4-190-91 భాస్కర్‌రావ్ నగర్ సైనిక్‌పురి సికింద్రాబాద్ 500094. |

తేది 06.11.2025 — అధీకృత అధికారి,
ప్రదేశం హైదరాబాద్. — కెనరా బ్యాంక్,



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. ఋణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జావీద్ షేక్, తండ్రి అబ్దుల్ హుస్సేన్, (ఋణగ్రహీత), 2. శ్రీమతి సఫియా షేక్, భర్త జావీద్ షేక్ (సహ-ఋణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నం: 5-10, గండిపేట్, రాజేంద్రనగర్, తెలంగాణ, భారతదేశం-500086. ఋణ ఖాతా నెం. AP/GAJ/GAJL/A000000234. | 23/07/2025 Rs.14,82,639/- | 04-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: భారతదేశం, తెలంగాణ- 500086, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా ఖలేజ్‌ఖాన్ గ్రామంలో ఉన్న 100 చదరపు అడుగుల (ఎ.సి.సి) కట్టుబడి ప్రదేశముతో 118 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 5-8 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం.5-7 దక్షిణం: ఇంటి నెం.5-9 తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇంటి నెం.5-6 గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ఎల్ఎఎన్‌లో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము". | | |
| 2 | 1. శ్రీ ఆనంద్ కుమార్ మక్కాడ్, తండ్రి దుర్గా ప్రసాద్ (ఋణగ్రహీత), 2. శ్రీ పవన్ కుమార్ మక్కాడ్ తండ్రి దుర్గా ప్రసాద్, (సహ-ఋణగ్రహీత). 3. శ్రీమతి దీపికా మక్కాడ్, (సహ-ఋణగ్రహీత). అందరి నివాసం: ఇంటి నెం. 4-7-154/3/118, బాలాజీ హిల్స్, పాండు రంగ నగర్, రాజేంద్రనగర్, అత్తాపూర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500048. ఋణ ఖాతా నెం.లు AP/HDB/GCBL/A000000039. | 23/07/2025 Rs.17,07,360/- | 04-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం - 500048, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నెం. 360లోని 125 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 118/భాగములోని నెం.4-7-154/3/118 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.118/భాగం, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: అటవీ సరిహద్దు గోడ గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ఎల్ఎఎన్‌లో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము". | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 06-11-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com,CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు పేరు/ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బండారి సురేష్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి బండారి స్వాతి .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 3-21, ఇమ్మాంబాద్, సిద్దిపేట, 502276, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502276 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 14-3-21, ఇమ్మాంబాద్, సిద్దిపేట, 502276, ఇమ్మాంబాద్, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502276. ఋణ ఖాతా నెంబరు. AP/WGL/SDPH/A000000097. | 13/08/2025 రూ. 7,46,809/- | 03-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీ, పాత జి.పి. ఇమాంబాద్, సిద్దిపేట వద్ద 75.30 చ॥గ॥లు లేదా 62.95 చ॥మీ॥ల భూమి విస్తీర్ణముతో భూమి మరియు ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 14-3-21 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 9-0 వెడల్పు రోడ్డు, పడమర: కోడూరి రాజేష్ ఖాళీ స్థలం, ఉత్తరం: పుల్లూరి ప్రేమ్‌రాజ్ కుమార్ ఇల్లు, దక్షిణం: రాదం కిష్టయ్య ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ మొలుగూరి మహేష్ కుమార్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి గద్దం భాగ్యలక్ష్మి .....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 1-1-22/4/బి, వివేకానంద కాలనీ, సిద్దిపేట, హనుమాన్ దేవాలయం, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502103. ఋణ ఖాతా నెంబరు. AP/WGL/SDPH/A000000085 & CO/CPC/CPOF/A000007683. | 13/08/2025 రూ. 36,58,696/- | 03-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ సిద్దిపేట (అర్బన్), సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మం॥, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీ, హనుమాన్‌నగర& (పాత జి.పి), నర్సాపురం (ఆర్/బి) వద్ద సర్వే నెం. 79/1లో 76.89 చ॥గ॥లు లేదా 64.28 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్‌నెం. 9 (ఉత్తరం వైపు)లోని భూమి మరియు ఆర్‌సిసి కొత్త ఇంటి నెం. (కేటాయించలేదు) యావదాస్తి సరిహద్దులు: తూర్పు: ప్రస్తుతం ఉన్న 21 అడుగుల రోడ్డు (ప్రతిపాదిత రోడ్డు 30 అడుగులు), పడమర: జె. ప్రసాద్ ప్లాట్ నెం. 8, ఉత్తరం: ప్రస్తుతం ఉన్న రోడ్డు 24 అడుగులు (ప్రతిపాదిత రోడ్డు 30 అడుగులు), దక్షిణం: అమ్మకందారు భవనము (ప్లాట్‌నెం. 9 (దక్షిణం వైపు)). | | |
| 3 | 1. శ్రీ బొల్లారం మల్లేష్ .....ఋణగ్రహీత, 2. శ్రీమతి బొల్లారం లక్ష్మి .....సహ-ఋణగ్రహీత, 3-1/2/1, 3-1/2/1, ఘన్‌పూర్ డిచ్‌పల్లి మండలం, నిజామాబాద్, ఘన్‌పూర్ డిచ్‌పల్లి మండలం, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503175. ఋణ ఖాతా నెంబరు. AP/WGL/NZBD/A000000200. | 13/08/2025 రూ. 5,13,449/- | 04-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్ మరియు డిచ్‌పల్లి మం॥ మరియు ఘన్‌పూర్ గ్రా॥ వద్ద 336 చ॥గ॥లు లేదా 280.92 చ॥మీ॥ల విస్తీర్ణము (ఖాళీ స్థలంలోని సర్వే నెం. 26లో నిర్మించబడినది) మరియు ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 668.07 చ॥అ॥లు గల ఖాళీ స్థలం జిపి. ఇంటి నెం. (3-1/2/1), అసెస్‌మెంట్ నెం. 374, ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గంగారం భూమి, తూర్పు: ఇసి గంగారం ఇల్లు, పడమర: గంగారం ఇల్లు. | | |
| 4 | [illegible] | 13/08/2025 [illegible] | 03-11-2025 |
| 5 | [illegible] | 13/08/2025 రూ. 12,06,715/- | 03-11-2025 |
| 6 | [illegible] | 13/08/2025 రూ. 14,02,865/- | 04-11-2025 |
| 7 | [illegible] | 13/08/2025 రూ. 11,02,217/- | 04-11-2025 |
| 8 | [illegible] | 13/08/2025 రూ. 12,96,403/- | 03-11-2025 |
| 9 | [illegible] | 13/08/2025 రూ. 13,90,441/- | 05-11-2025 |
| 10 | [illegible] | 13/08/2025 రూ. 14,89,780/- | 04-11-2025 |
| 11 | [illegible] | 13/08/2025 రూ. 8,07,123/- | 03-11-2025 |
| 12 | [illegible] | 13/08/2025 రూ. 13,05,420/- | 04-11-2025 |
| 13 | [illegible] | 13/08/2025 రూ. 50,66,547/- | 03-11-2025 |
| 14 | [illegible] | 13/08/2025 రూ. 8,74,656/- | 04-11-2025 |
| 15 | [illegible] | 13/08/2025 రూ. 7,97,587/- | 04-11-2025 |
| 16 | [illegible] | 13/08/2025 రూ. 10,11,519/- | 04-11-2025 |
| 17 | [illegible] | 13/08/2025 రూ. 20,50,359/- | 04-11-2025 |

ప్రదేశం: తెలంగాణ, తేది: 06.11.2025 — (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తెలంగాణ జాగృతిలో బీఆర్ఎస్ నాయకుల చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (నినాదం) :** తెలంగాణ జాగృతిలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధులకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితవారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వా నిం చారు. బుధవారం నిజామాబాద్ లోని జాగృతి కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో వారు కవిత ఆధ్వర్యం లో జాగృతిలో చేరారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమకా రుడు, నిజామాబాద్ జిల్లా నాయకుడు సూదం రవిచంద్ర, నిజామా బాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరేశ్, ప్రముఖ బీసీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ఆధ్యక్షురాలు విజ యలక్ష్మి, యాదవ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు మంజుల యాదవ్, బోధన్ నియో జకవర్గంలోని నవీపేట మండలం రాంపూర్ మాజీ సర్పంచ్,పీఏసీఎస్ మాజీ చైర్మన్ దొంత ప్రవీణ్, మొకన్ పల్లి మాజీ ఎంపీటీసీ జనార్ధన్, మహంతం మాజీ సర్పంచ్ రాజేశం, నందిగాం మాజీ ఎంపీటీసీ సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్ సొద శ్రీనివాస్, బినోల మాజీ సర్పంచ్ పీతంబర్, నాయ కులు సన్నీ, సాయి కుమార్, డాంగే సతీశ్, కుమ్మరి కృష్ణ తదితరులు జాగృతిలో చేరా రు. రెంజల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గౌరాజీ రాఘవేంద్ర యాదవ్, నాయకులు నీల, తెలం గాణ శంకర్, తిరుపతి, రాము చేరారు. బోధన్ నియో జకవర్గానికి చెందిన నాయకులు శంకర్, శేఖర్ రాజ్,జాదవ్ రాజ్, నిజామా బాద్ అర్బన్‌కు చెందిన శంకర్,విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తదిత రులు చేరారు. కార్యక్రమంలో రైతు జాగృతి మంతెన నవీన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అవంతికుమార్, మగ్గరి హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని పరిశీలించిన రసింహారావు



**మధిర, నవంబర్ 5(నినాదం):** ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి సంగారెడ్డి అనే రైతు సెరికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీ ద్వారా పట్టుపురుగులకు సంబంధించిన వ్యవసా యంను చేస్తున్నారు. బుధవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు రైతు రంగారెడ్డి తో కలిసి పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని పరిశీలించి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను రెండు ఎకరాల భూమి లో సాగు చేస్తున్నానని, మొదటి పంటగా అధికారులు చెప్పిన విధంగా అనుకున్న దిగుబడి వచ్చిందని రెండు రోజుల్లో పంటలు అమ్ముతానని, ఈ ప్రాంతంలో ఈ సాగుకు అనుకూలమైన వాతావరణం ఉందని, చిన్న సన్న కారు రైతులు ఈ సాగు చేసుకోవడం వలన ఎటువంటి వర్షాలు, గాలి దుమ్ములు వంటి ప్రకృతి విపత్తులు వచ్చినా నష్టాలు రావని రైతుకు మంచి లాభసాటి వ్యవసాయంగా ఉంటుందని అన్నారు. వీరి వెంట మాజీ రైతు సంఘం నాయకులు శీలం వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు భరత్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



**మధిర, నవంబర్ 5 (నినాదం):** నవంబర్ 4 మంగళ`వారం కొత్తగూ డెంలో జరిగిన అండర్ 17 బాలికల కబడ్డీ సెల క్షన్స్‌లో మధిర భారత్ స్కూల్ విద్యార్థిని బాజీనీ యుడు చంద్రిక రాష్ట్ర స్థాయి ఎంపికలలో అ త్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో జరగ బోయే కబడ్డీ పోటీలకు ఎంపిక అయినది. ఈ సందర్భంగా విద్యార్థి నీని భరత్ విద్యాసంస్థల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ శ్రీమతి విద్యాలత , వెంకటరెడ్డిలు, హెడ్మాస్టర్ జింకల కోటేశ్వరరావు,టి.ఉమాదేవి, ఇన్చార్జిస్ కటికల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, పి ఈ టి నీలిమ, మరియు వారి తల్లిదండ్రులు చంద్రికను అభినందించి చక్కటి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించడం జరిగింది.

## సుదర్శన్‌రెడ్డికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుభాకాంక్షలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవం బర్ 5 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుద ర్శన్ రెడ్డిని సెక్రటేరియట్‌లోని కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఐ డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

# మాకు న్యాయం చేయండి..

## ఇంటి నెంబర్ మార్చుకొని స్వాధీనం చేసుకున్నారు..!



**ఇల్లందు నవంబర్ 5 (నినాదం):** వృత్తి రీత్యా కుటుంబ సమేతంగా మేము వేరే ప్రాంతంలో నివాసం నుండి పదవి విరమణ పొందిన అనంతరం మా స్వస్థలమైన ఇల్లందు కు వచ్చి మా ఇంటిని బాగు చేసుకొని నివాసం ఉండాలనుకునే క్రమంలో మా అన్న వేమూరి రామస్వామి ఆయన కుటుంబ సభ్యులు కలిసి దౌర్జన్యంగా మా ఇంట్లో చొరబడి మమ్మల్ని లోనికి రానివ్వకుండా లేదని తమ్ముడు వేమూరి రామస్వామి ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి సుదిమళ్ళ పంచాయతీ పరిధిలోని కరెంట్ ఆఫీస్ ఏరియా కు చెందిన మా రామస్వామి బుధవారం వారి సమస్యను మీడియా ముందు వెల్లబుచ్చారు. సింగరేణి ఉద్యోగినైన తాను వృత్తిరీత్యా మణుగూరులో ఉండాల్సి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో మా ఇంటిని అద్దెకి ఇచ్చి వెళ్లామన్నారు. అయితే మా తండ్రి ముత్తయ్య ఇరువురు అన్నదమ్ములైన మాకు ఇద్దరికీ ఉన్న భూమిని రాసి ఇచ్చారని తెలిపారు. పదవి విరమణ పొందిన తాను తిరిగి వచ్చేలోగా పక్కనే ఉన్న అన్న రామస్వామి ఇంటిని తన పేరు రాయించుకొని స్థానికంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల సహకారంతో తినపై దౌర్జన్యాలకు పాల్పడుతూ ఇంట్లోకి రానీయకుండా బెదిరిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై తాను స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారు సైతం ఇల్లు తనదేనంటూ చెప్పినప్పటికీ వినకుండా మా వెనక పెద్దపెద్ద వ్యక్తులు ఉన్నారని,స్థానికంగా ఉంటున్న ఇద్దరి సహకారంతో ఎమ్మెల్యే అండ తమకుందంటూ బెదిరింపులకు పాల్పడుతుండటంతో చేసేదేం లేక మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని వాపోయారు. ఇద్దరి పేరు ఒకే విధంగా ఉండడం మూలాన దీన్ని ఆసరాగా చేసుకొని ఇంటిని తన పేరు మీద మార్చుకోవడం జరిగిందని ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు పోలీసు అధికారులు జోక్యం చేసుకొని మా ఇంటిని మాకు అప్పగించాలని వేమూరి రామస్వామి తో పాటు ఆయన కుటుంబ సభ్యులైన, వేమూరి సుశీల,ప్రశాంత్, సాధన, ఆకాంక్షలు వేడుకున్నారు.

## 10న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 (నినాదం) :** బీసీ లకు 42శాతం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వే షన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు)బిఎల్పి రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో నవంబర్ 10న జిల్లా కలెక్టర్ ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు పంపాలని నిర్ణయించినట్లు బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2025లో బిసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ లకు పంపి 7 నెలల అవుతున్న కేంద్ర ప్రభుత్వం వద్ద గత 7నెలలుగా పెం డింగ్‌లోనే ఉన్నదన్నారు.ఈనేపథ్యంలో రాబోయే శీతా కాల పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చుందకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్య లు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ప్రధాన కార్యదర్శి యాటల అనిల్ కుమార్, జిల్లా కమిటి సభ్యురాలు రాధా పాల్గొన్నారు.

### విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు

పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి.

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎర్ర శ్రీనివాసరావు. వై విక్రమ్.



**ఖమ్మం, నవంబర్ 5(నినాదం):** ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ 48వ మహాసభలు ఖమ్మం నగర కేంద్రంలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ఇందిరానగర్ నందు నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు గల పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత ఆవిష్కరించారు. తదనంతరం మహాసభ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు వై విక్రం లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగావిద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాద భావాజాలను చొప్పించే ప్రయత్నం చేస్తుందని అటువంటి మతతత్వ భావజాలానికి మతతత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతూ శాస్త్రీయ విద్యావిధానానికై భవిష్యత్తు పోరాటాలు చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వవలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసే విధంగా ఉందని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోకుండా చదువులను మధ్యలోనే ఆపేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని నిమ్న వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సి వస్తుందేమో అన్న భయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు అమలు చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించేట ువంటి పోరాటాలలో భాగస్వాములు అవ్వడం కోసం విద్యార్థి లోకమంతా కదిలి రావాలని తెలియజేశారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ ప్రవీణ్ మాజీ నాయకులు ఎంఏ జబ్బర్ దొంగల తిరుపతిరావు జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నాయకులు త్రినాధ్, లోకేష్, భరత్, పూజిత, సింధు, సాత్విక, రమణ,కావ్య, శ్రావ్య, మౌనిక,త్రివేణి పాల్గొన్నారు.

# అదో జాతీయ ఉపాధిహామీ కార్యక్రమం..?

సమాచారం ఇవ్వడానికి
రూ.2లక్షలపైగా చెల్లించాలి.!
అధికారులను ప్రశ్నిస్తే
విలేకరులపై కేసులా!
అధికారులు జారీచేసిన ధృవీకరణ
"చిత్రం భలే విచిత్రం"...?



పాలేరు, నవంబర్5( నినాదం): సమాచార చట్టం హక్కు ద్వారా ఉపాధి హామీలో అవకతవకలు జరిగాయని అందిన సమాచారం మేరకు ఓ సామాజిక కార్యకర్త.. సమాచార చట్టం ద్వారా దరఖాస్తు చేసిన నేపథ్యం. చేసిన దరఖాస్తుకు సంబంధించిన సమాచారం ఇవ్వా లంటే రెండు లక్షల రూపాయలకు పైగా చలానా చెల్లించి అట్టి నకళ్ళు పంపించాలని మండల స్థాయి అధికారులు ఆదేశించిన నేపథ్యం.ఆపై సదరు కార్యకర్తకు నోటీసు రూపంలో అందింది. ఖమ్మం జిల్లా నేల కొండపల్లి మండల పరిధిలో ఉపాధి హామీ పథకంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయింటూ గత కొంత క్రితం కొన్ని పత్రిక`లు ప్రశ్నిస్తూ ప్రచురించాయి. అవినీతి పాల్పడ్డ అధికా రులను ప్రశ్నించిన పత్రికా విలేక రులపై అధికారులు పోలీస్‌కేసులంటూ బెది రించి పోలీసులు పిలి పించి ఆఫీసుల నుంచి బయటి గెట్టేశారు. గత కొన్ని నెలల క్రితం సామాజిక తనిఖీల మండల సభలో సమాచారాన్ని కోరారు. ఇదే వ్యవహారంపై ఓ మండల స్థాయి అధికారి విచక్షణ కోల్పోయింది ప్రవర్తించినట్లు ఆనాడు పత్రికలు ప్రముఖంగా ప్రచురించిన నేపథ్యం. ఇదే వ్యవహారంపై సమాచారం అడిగిన ఓ దరఖాస్తుదారునికి వివరాలు ఇవ్వాలంటే రెండు లక్షలు చెల్లించాల్సిందే అంటూ.ఓ కాగితాన్ని సంబంధిత అధికారులు అందజేయడం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తోంది. హైకోర్టు ఆదేశాలు ప్రకారం బి పి ఎల్ కార్డు కలిగిన సదరు దరఖాస్తుదారులకి ఉచితంగా సమాచారం అందించాలని డిమాండ్లు వెల్లు వెతుతున్నాయి.

# సిపిఐ వందేళ్ల ఉత్సవం..

శ్రమజీవుల విరాళం 100016
శ్రామికుల ఎర్ర జెండాను
మరింత ఎరుపెక్కిద్దాం
అన్నివర్గాల ప్రజలు శతవసంతోత్సవాల్లో
భాగస్వామ్యం కావాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్5 (నినాదం):** డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందు తోంది. ఉత్సావాల జయప్రదానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమఫలితం నుంచి కూడబెట్టిన రూ.100016లను బుధవా రం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామి కులు, కర్షకులు, పేదవర్గాల జెండా ఎర్ర జెండా నేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరా టాలు చేస్తున్నారన్నారు. శ్రామికుల ఎర్ర జెం డాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడ లు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్భంగా ఖమ్మంలో 5లక్షల మంది తో జరిగే బహిరంగ సభ, ఉత్సావా లను సంఘ టిత, అసంఘటిత రంగకార్మికులు కదలి రావా లని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్షులు కంచర్ల జమల య్య, కార్యదర్శి గెద్దాడు నగేష్, మాజీ కౌన్సిలర్ సత్యనా రాయణా చారి, హమాలీ వర్కర్స్ యూని యన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి,తరాల రాజు, నీలం మొగిలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### సామినేని రామారావు హత్యను

## నిరసిస్తూ ర్యాలీ



మధిర, నవంబర్ 5(నినాదం): మధిరలో బుధవారం నిర్వహించినటువంటి నిరసన ర్యాలీలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మ దుపల్లి గోపాలరావు, పార్టీ కార్యకర్తలు, రైతు సంఘం సభ్యులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ సమగ్ర విచారణ చేసి దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండు చేయడం జరిగింది.

### సేల్స్, సర్వీస్ రంగాల్లో ఉద్యోగావకాశాలు

### రేపు ఖమ్మంలో జాబ్ మేళా

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 5 (నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మం జిల్లాలో ఖాళీల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించను న్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ జాబ్ మేళా రేపు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటీఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జరగ నుంది. భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్ సంస్థలో మొత్తం 24 ఉద్యోగాలు భర్తీ చేయను న్నట్లు ఆయన వివరించారు. అందులో సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టులు 22, సర్వీస్ అడ్వ యిజర్ పోస్టులు 2 ఉన్నాయి.సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టులకు ఏదైనా డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న 22 నుండి 30 ఏళ్ల మధ్య వయస్సు గల యువకులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల వేతనం అందించనున్నారు. వీరు ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో పని చేయా ల్సి ఉంటుందని అన్నారు సర్వీస్ అడ్వయిజర్ పోస్టులకు డీజిల్ మెకానిక్ లేదా బిటెక్ మెకానికల్ అర్హత గల 22 నుండి 30 సంవ త్స రాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల వేతనం ఉంటుందని అన్నారు అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు తప్పనిసరిగా హాజరుకా వాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలియజేసారు. మరిన్ని వివరాల కోసం 7036902902 నంబరును సంప్రదించాలని తెలిపారు.

# నేలకొండపల్లిలో కార్తీక పౌర్ణమి సందడి




పాలేరు,నవంబర్5(నినాదం): ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాల యాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శైవక్షేత్రాలకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. అభిషే కాలు, కుంకుమార్చన పూజలు జరిపి, ఉసిరి చెట్టుకు మహిళలు పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. 365 ఒత్తులను భక్తులు వెలిగిం చారు. శివునికి దీపారాధన జరిపితే పుణ్యం లభిస్తుందని భక్తులు చెబుతున్నారు. శివనా మస్మరణతో దేవాలయాలు మార్మోగుతున్నాయి.

### దేవుడు దర్శనాలకు వరమిస్తే

# అధికారులు అడ్డుపడుతున్నారు..!





**పాలేరు, నవంబర్5(నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సంతాన వేణుగోపాల స్వామి శివాలయములో భక్తులులపై భారం ప్రభుత్వ కొత్త వ్యాపారం పురాతన దేవాలయంల నుండి భారీగా ఆదాయం పొందాలి అని ప్రభు త్వం అనాలోచిత నిర్ణయం, సామాన్య భక్తుల పై భారం. పడుతుంది, ప్రభుత్వం కంటే భక్తులే దేవాలయం ను అభివృద్ధి చేస్తున్నారు వారి స్వంత ఖర్చులు తో, ప్రభుత్వం నిధులు ఇచ్చి ఎటువంటి అభివృద్ధి చేయటం లేదు.అటువంటి భక్తుల పై అర్చన కు, నెలవారి గోత్ర నామాలకు 20, రూ.516లు అంటూ కొత్త గా ప్రవేశపెట్టింది.ఈ విషయంపై దేవాలయ ఈవోని సంప్రదించగా పై నుంచి వచ్చిన ఆర్డర్స్ అని తెలిపారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తక్షణమే చేరే తీసుకొని ఈ భారం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుంది ప్రభుత్వం దేవాలయ ఆస్తులు కాపాడట లో, పూర్తిగా విఫలం అయ్యింది కబ్జాలు చేస్తున్న పట్టించుకోరు వచ్చే ఆదాయంలనుపై దృష్టి పెట్టకుండా పేద, మధ్య తరగతి భక్తుల పై భారం పై పడుతుంది అని, ప్రజలు అభయోగపడు తున్నారు.ఈ విషయంపై ఆమ్ ఆద్మీ పార్టీ, తీవ్రంగా ఖండించింది.

తక్షణమే దేవాదాయ శాఖ దేవాలయంలలో పూజలుపై విధించిన ధరలును ఉపశమహ రించుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం.లేదు అంటే ఉద్యమంకు దారి తీస్తుంది. సంతకాల సేకరణ చేసి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం చేస్తాము. అని అమ్ ఆద్మీ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ తెలిపారు.

# తుల్జా భవాని జాతర ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించాలి

వైరా ఎమ్మెల్యేను కలిసిన
బంజారా సంఘాల జేఏసీ ఛైర్మన్ డాక్టర్
శంకర్ నాయక్, వైస్ ఛైర్మన్
బానోత్ వీరు నాయక్

హైదరాబాద్‌కు తరలిన ఉద్యోగ,
ఉపాధ్యాయ, సాధులు,
బంజార సంఘాల నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్5 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీశ్రీశ్రీ సేవా లాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు చేయుట గురించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ అటవీ శాఖ బోర్డు సభ్యులు, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మ న్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందచేశారు. జిల్లాకు చెందిన బంజారా ఉపాధ్యాయ, ఉద్యోగ, సాధులు, బంజారా సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 50 మందికిపైగా హైదరాబాద్‌కు తరలివెళ్లి రాం దాస్‌నాయక్‌ను కలిశారు. బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవాలకు సంబంధించి ఎటువంటి ఆలయాలు, జాతర స్థలాలు లేవని, దీనివల్ల ప్రతీ యేటా జాత రలు నిర్వహించేందుకు బంజారా ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా బం జారా జనాభా ఉన్నారని పేర్కొన్నారు.గతంలో జిల్లా కేంద్రంలోని రేగళ్ల ప్రాంతంలో కొంత స్థలా న్ని ప్రభుత్వం కేటాయించినప్పటికీ అనివార్య కార ణాల వల్ల ఆలయ నిర్మాణం జరగలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంత్ శ్రీశ్రీశ్రీ సేవా లాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని ఆలయ నిర్మా ణంతోపాటు జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని అన్ని అనుమతులతో ప్రభుత్వం కేటా యించే విధంగా కృషి చేయడంతోపాటు ప్రభు త్వం నుంచి నిధులు మంజూరు చేయాలని, అవ సరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరితగతిన అన్ని అనుమతులతో స్థలం కేటాయించడంతోపాటు జా తర నిర్వహణకు అవసరమైన నిధులు, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనం తరం జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలు ఎదుర్కొం టున్న అనేక సమస్యలను విన్నవించారు. శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పా టుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో జగదంబసేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు, సాధుల సంఘం రాష్ట్ర అధ్య క్షులు నూనావత్ శంకర్, బిచ్చ సాధు, వస్రాం సాధు, బంజారా భవన్ పాల్వంచ కమిటీ నాయ కులు భూక్య చందు, బానోత్ రాము, జిల్లా జేఏసీ నాయకులు ధరావత్ కాన్షీరాం, బానోత్ రమేష్, డాక్టర్ వెంకట్, జాటోత్ భరత్, టిఎస్‌టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు బి.మోహన్, సపావత్ బాలకృష్ణ, జర్పుల బిక్కులాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ నాయక్, ధరావత్ కృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్ నాయక్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గుగులోత్ మోహన్ నాయక్, చంద్రుగొండ మం డల అధ్యక్షులు భూక్య రాందాస్ రాథోడ్, జిల్లా నాయకులు బానోత్ చందర్ నాయక్, ఏజెన్సీ పరి రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ లాల సింగ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, భారతీయ గోర్‌బంజా రా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ గణేష్, గుగులోత్ కోటి,బానోత్ రాము, జర్నలిస్టు సం ఘాల నాయకులు బానోత్ నాగేశ్వరరావు, బానోత్ రమేష్, బానోత్ రాందాస్, ధరావత్ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మూడ్ జయరాం నాయక్, బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాళోత్ గాంధీనాయక్, సీపీఐ నాయకులు మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి పొంగులేటి సాయం





పాలేరు, నవంబర్4( నినాదం) నేలకొండపల్లి మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన 32 కుటుంబాలకు మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం చేశారు.మరణించిన వారి కుటుం బానికి రూ.10వేలను స్థానిక కాం గ్రెస్ నాయకులు అందించారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పి ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పాలేరు నియోజకవర్గంలో మృతి చెందిన ప్రతి కుటుం బానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు.ఈరోజు నేలకొం డపల్లి మండ లంలో మర ణించిన 32కుటుం బాలకు ఒక్కో కుటుం బానికి రూ.పదివేలు అందించామని వారు తెలిపారు.ఒకవైపు ప్రభుత్వం ద్వారా వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నియోజ కవ ర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పి ఎస్ ఆర్,ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తు న్నారని వారు చెప్పారు. పాలేరు ప్రజలకు పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టా లను తీరుస్తున్న గొప్ప నాయకులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి అని వారుఅన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,బొడ్డు బొందయ్య, మండల నాయకులు కుక్కల హను మంతరావు, వంగవీటి నాగేశ్వర రావు, గోళ్ళ శ్రీను, మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం

### పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి





**అమరావతి, నవంబర్5(నినాదం):** ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్లిందని వివరించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేల టార్పాలిన్‌లు అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా రెగ్యులర్ అని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిమిషాల్లో నిర్ధారణ చేసే సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# దుబాయ్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

### పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ



**అమరావతి, నవంబర్5(నినాదం):** ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ - ఇండియా స్పీసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷-లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ - ఇండియా స్పీసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

## మరోమారు కేబినేట్ కమిటీ భేటీ

### చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం



**అమరావతి, నవంబర్5(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంవాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష



**అమరావతి, నవంబర్5(నినాదం):** ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదుల నిర్మాణం ప్రారంభం

### విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్





**శ్రీకాకుళం, నవంబర్5(నినాదం):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగల్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# ఆదుకోవాల్సింది పోయి.. వీళ్లా ప్రభుత్వాన్ని నడిపేది?

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి




**తాడేపల్లి, నవంబర్5(నినాదం):** చంద్రబాబు ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి మండిపడ్డారు. లోకేష్ 4 గంటల్లో 4వేల దరఖాస్తులు తీసుకున్నారని ఎల్లోమీడియా రాసింది. పబ్లిసిటీ కోసం తప్ప ప్రజలు నమ్ముతారో లేదో తెలుసుకోరా? అని దుయ్యబట్టారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పెన్షన్ల విషయంలోనూ దారుణంగా మోసం చేశారు. 5 లక్షల మంది పెన్షన్ దారులను తగ్గించారు. కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇప్పటికీ ఇవ్వలేదు" అంటూ నిలదీశారు. "రైతులపై తుపాను దెబ్బ కొడితే వారిని ఆదుకోవాల్సిందిపోయి గాలికి వదిలేశారు. చంద్రబాబు లండన్, లోకేష్ క్రికెట్ చూడటానికి వెళ్లారు. వీళ్లా ప్రభుత్వాన్ని నడిపేదీ?. గూగుల్ సెంటర్ వల్ల లక్షా 80 ఉద్యోగాలు వస్తాయని పబ్లిసిటీ ఇస్తున్నారు. నిజానికి పదివేల ఉద్యోగాలైనా తెప్పించగలరా?. ఆరోగ్యశ్రీ లేక జనం అల్లాడిపోతుంటే పట్టించుకోరా?. ఏ ఆస్పత్రిలోనూ ఆరోగ్యశ్రీ అమలు కావటం లేదు. రాష్ట్రంలో రైతులు బతకటమే కష్టం అన్నట్టుగా మారింది. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు టమోట, మామిడి, ఉల్లి పంటలను రోడ్డు మీద కాలువల్లో పడేసే దుస్థితి నెలకొంది. ..అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. సమస్యలతో జనం ఉంటే చంద్రబాబు లండన్‌లో విహరిస్తారా?. లులూ మాల్ పేరుతో వందల కోట్ల విలువైన భూమిని ధారాదత్తం చేస్తారా?. అందులో పెద్ద స్కాం ఉందన్న సంగతి సాధారణ ప్రజలకు కూడా తెలుసు. వైఎస్ జగన్ 18 సార్లు ప్రెస్‌మీట్ పెట్టి ప్రశ్నిస్తే ఒక్క దానికీ సమాధానం చెప్పలేదు. ఆదినారాయణరెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్క జడ్పీటీసీ అయినా గెలవగలరా?. జగన్ సీటు ఇస్తే గెలిచి తర్వాత పార్టీ మారిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి ఇప్పుడు జగన్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా? ..పోలీసులను అడ్డం పెట్టుకుని జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచి వీరుడిలాగ మాట్లాడతావా?. పోలీసులు లేకుండా ఒక్క సీటైనా గెలవగలరా?. అధికారం ఉందని నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. మహిళా క్రికెటర్ శ్రీచరణికి ప్రభుత్వం ఎందుకు న్యాయం చేయలేదు?. మిగతా అన్ని రాష్ట్రాల క్రికెటర్‌లకు ఆయా ప్రభుత్వాలు కోటి చొప్పున పారితోషికం ఇచ్చాయి. ముంబాయి వెళ్లి క్రికెట్ చూసిన లోకేష్ ఎందుకు శ్రీచరణికి ప్రోత్సాహకాలు ఇవ్వలేదు?. నకిలీ మద్యాన్ని బయట పెట్టారనే జోగి రమేష్ ని అరెస్టు చేశారు. బెల్టు షాపులోని మద్యనే బస్సు ప్రమాదానికి కారణమన్నందుకు మా పార్టీ నేత శ్యామలాకు నోటీసులు ఇచ్చారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఏ గ్రామానికి వచ్చినా బెల్టుషాపును చూపిస్తా" అంటూ సతీష్‌రెడ్డి సవాల్ విసిరారు.

# పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**అనంతపురం, నవంబర్5(నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం మరువక ముందే.. అనంతపురం జిల్లా మరో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. పుట్లూరు మండలం చింతలకుంట సమీపంలో ఆర్టీసీ బస్సు పొలాల్లోకి తీసుకెళ్లింది. పుట్లూరు నుంచి పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులతో ఆర్టీసీ బస్సు వెళుతోంది. అయితే ఆర్టీసీ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో అతివేగంతో ఆర్టీసీ బస్సు పుట్లూరు వద్ద అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో భయాందోళనకు గురైన ప్రయాణికులు కిటికీ నుంచి కిందకి దూకేశారు. ఆర్టీసీ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్రమత్తమైన స్థానికులు గాయపడిన విద్యార్థులతో పాటు ఇతర ప్రయాణికుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ నరవ వరప్రసాద్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి నరవ వెంకటలక్ష్మి ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 2/2, డొంకాడ గ్రా॥, నక్కపల్లి మం॥, అనకాపల్లి జిల్లా, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రూరల్, నక్కపల్లె, ఆంధ్రప్రదేశ్ - 531126. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/KKNDA/A000000117.** | 10-07-2025 రూ. 12,63,844/- | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** డాక్యుమెంట్ నెం. 3835/2019 కోసం షెడ్యూల్, విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఎస్ఆర్ఓ, నక్కపల్లి మండలం, డొంకాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం. 105.5 లో 133.33 చ॥గ॥లు లేదా 278.30 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి టెర్రస్ ప్లింత్ ఏరియా 616, ఎల్.పి.ఎం .1835తో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30.0 అడుగులు: కర్రి బాబ్జీ కి చెందిన ఇల్లు, పడమర: 30.0 అడుగులు: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: 40.0 అడుగులు: చందిన శ్రీను, పాలూరి చిట్టిబాబు లకు చెందిన స్థలం, దక్షిణం: 40.0 అడుగులు: అలుగోలు నాగేశ్వరరావుకు చెందిన ఇల్లు. | | |
| 2 | **1. కుమారి ఉమ్మి కృష్ణవేణి ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఉమ్మి జ్యోతి అఖిల ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ వెన్నపు వెంకటేశ్వర రావు ...2వ సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 11-2-71, జగ్గంగారిపేట, సామర్లకోట మండలం, ఆంధ్రప్రదేశ్ - 533440. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000185.** | 10-07-2025 రూ. 5,75,371/- | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ, సామర్లకోట మండలం, సామర్లకోట్ మునిసిపాలిటీ, జగ్గమ్మగారిపేట గ్రామం, సర్వే నెం. 52/2, డి.నెం. 11-2-71 సమీపాన, అసెస్‌మెంట్ నెం. 1066004196 వద్ద 70.83 చ॥గ॥లు లేదా 59.22 చ॥మీ॥ల స్థలం, ఆర్‌సిసి డాబా ఇంటితో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25.6 అడుగుల రోడ్డు, పడమర: 25.6 అడుగుల డ్రైనేజీ కాలువ, ఉత్తరం: 25.0 అడుగుల యేసురత్నం ఇల్లు, దక్షిణం: 25.0 అడుగుల వెన్నెట లక్ష్మి ఇల్లు, పైన పేర్కొన్న సరిహద్దులలో 70.83 చ॥గ॥లు లేదా 59.22 చ॥మీ॥ల ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి డాబా ఇల్లు సాధారణ మార్గాలు, జలమార్గం మరియు అన్ని సులభమైన హక్కులతో పాటు. | | |
| 3 | **1. కుమారి పోతల లక్ష్మి ....రుణగ్రహీత, 2. శ్రీ పోతల సుధా ఆనంద్ విజయ్‌కుమార్ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 3-99, ఎస్‌సి స్ట్రీట్, ఈస్ట్ లక్ష్మీపురం, గొంతువానిపాలెం, యేలేశ్వరం జిల్లా, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ - 533429. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/RJDR/A000000376.** | 10-07-2025 రూ. 9,77,364/- | 03-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, ప్రతిపాదు సబ్ రిజిస్ట్రార్, యేలేశ్వరం మండలం, తూర్పు లక్ష్మీపురం గ్రామ పంచాయతీ, తూర్పు లక్ష్మీపురం, ఆర్.ఎస్. నెం. 22, బ్లాక్ నెం. 3, డోర్ నెం. 3-99, అసెస్‌మెంట్ నెం. 349, 143.75 చ॥గ॥లు లేదా 120.18 చ॥మీ॥ల విస్తీర్ణం, ఆర్‌సిసి టెర్రస్ హౌస్ (ప్లింత్ ఏరియా 408 చ॥అ॥లు)తో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లా అమ్మాజీ ఇల్లు 34'-6", దక్షిణం: పంచాయతీ సిమెంట్ రోడ్డు 37'-0", పడమర: పంచాయతీ సిమెంట్ రోడ్డు 34'-06", ఉత్తరం: వెంగళ పాండు ఇల్లు 38'-0", విస్తీర్ణం: 143-75 చ॥గ॥ల స్థలం మరియు టెర్రస్ ఇల్లు అన్ని సౌకర్య హక్కులతో. | | |
| 4 | **1. శ్రీ వెంకటేశ్వర రావు గారపాటి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మనీషా కనక దుర్గా గారపాటి ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 4-1-1, అబ్బిరెడ్డి వారి వీధి, అమలాపురం గ్రామం, అమలాపురం మండలం, డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/AMLP/A000000331.** | 10-07-2025 రూ. 16,05,290/- | 03-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం గ్రామం, అమలాపురం మునిసిపాలిటీ, బూపాయిఅగ్రహారం ప్రాంతం, అమలాపురం సబ్-రిజిస్ట్రీ, జిరోయిట్ డ్రై ఆర్.ఎస్. నెం. 483/2లో ఎ. 0-03.35 సెంట్లు దానికి సమానమైన 162.14 చ॥గ॥ల స్థలం విస్తీర్ణంలో (ప్రస్తుతం ఆర్.సి.సి భవనం డోర్ నంబర్ 4-1-1/7 మరియు బిల్టప్ ఏరియా 650 చ॥అ॥లు కలిగి ఉంది) ఎ. 1-76 సెంట్లలో దక్షిణ వైపున ఉన్న ఎ. 0-67.5 సెంట్లతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మోక రాజు భూమి - 44'.3", దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు - 32'2, పడమర: అనపిండి మధుసూధనరావు మరియు సుబ్రహ్మణ్య స్థలం - 44'.5", ఉత్తరం: నేడింపల్లి సూర్యనారాయణరాజు మరియు దంతులూడి వెంకటపతిరాజుల భూమి - 33'3". | | |
| 5 | **1. శ్రీ ప్రణీత్ కొల్లాబత్తుల ...రుణగ్రహీత, 2. శ్రీమతి కాంతరత్నం కొల్లాబత్తుల ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ రత్న రాజు కొల్లాబత్తుల ....2వ-సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 2-20, కోన వారి గ్రూప్, గుడిముల, కంద్రిక, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533251. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000798.** | 10-07-2025 రూ. 25,45,667/- | 04-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం సబ్ రిజిస్ట్రార్, సఖినేటిపల్లి మండలం, గుడుముల గ్రామ పంచాయితీ, గుడిముల ఖద్రిక, ఆర్.ఎస్. నెం. 193/10-ఎ. 0.23 సెంట్లు = 532-4 చ॥గ॥ల భూమి, స్థలం మరియు ఆర్‌సిసి గ్రౌండ్ + మొదటి అంతస్తు భవనం డోర్ నెం. 2-7తో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత మిగిలిన భూమి 74-0, దక్షిణం: రోడ్డు 64-6, పడమర: పంట బోదె, నల్లి హేమ సుందరరావు భూమి 74-0, ఉత్తరం: దాత మిగిలిన భూమి 64-6. విస్తీర్ణం 532-4 చ॥గ॥ల స్థలం మరియు ఆర్‌సిసి భవనం. | | |
| 6 | **1. శ్రీ నాగబాబు పెదపూడి ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగజ్యోతి పెదపూడి ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 3-2-3, ఖండవల్లి, రామాలయం దగ్గర, రూరల్, పెరవలి, ఆంధ్రప్రదేశ్ - 534330. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/AMLP/A000000319.** | 10-07-2025 రూ. 9,82,704/- | 04-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పశ్చిమగోదావరి జిల్లా, సజ్జాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం, ప్రవళి మండలం, ఖండవలి గ్రామ మావోర్ పంచాయితీ ఏరియా, ఖండవలి గ్రామం, ఆర్.ఎస్. నెం. 339/6 లో 83.33 చ॥గ॥ల ఖాళీ స్థలం విస్తీర్ణముతో డోర్ నెం. 3-43 దగ్గర (ప్రస్తుతం ఆర్‌సిసి భవనం డోర్ నెం. 3-2-3 గా ఉంది) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మైపాల వీర వెంకట సత్యనారాయణ స్థలం - 50'00", దక్షిణం: అడ్డారి సూరపురాజు మరియు ఇతరుల స్థలం - 50'00", పడమర: అడపా శక్తియ్య యొక్క స్థలం - 50'00', ఉత్తరం: వడలి నుండి ముక్కామల రోడ్డు - 15'00. | | |
| 7 | **1. శ్రీ మౌలాన అబ్దుల్ కలాం అజాద్ షేక్ (మరణించినారు) ...రుణగ్రహీత, 2. శ్రీ అలిం బాష షేక్ ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి మీరా తున్నీసా షేక్ ...2వ సహ-రుణగ్రహీత,** డి.నెం. 5-9, గోపాలపురం, గోపాలపురం, పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు, ఆంధ్రప్రదేశ్ - 534316. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000234 & AP/RAJ/THRD/A000000628.** | 16-07-2025 రూ. 11,70,002/- | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ తేది: 30-05-2000 ప్రకారం, ఎ మార్క్ వాటాకు సంబంధించిన డాక్యుమెంట్ నెం. 608/2000 ప్రకారం, రుణ దరఖాస్తుదారుడి వాటాతో పాటు ఆమోదం పొందిన ప్లాంట్ మరియు ఇంటి పన్ను రసీదు, పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రీ, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపురం గ్రామం, ఆర్.ఎస్. నెం. 429, డోర్ నెం. 5-10 దగ్గర, దక్షిణం వైపు ఉన్న స్థలం 112/6 చ॥గ॥లు = 94.157 చ॥మీ॥లతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాట్నా రెహమాన్ ప్రహరీ గోడ - 26.6 అడుగులు, దక్షిణం: యలమతి సోమ రాజు ఇల్లు మరియు స్థలం - 40.6 అడుగులు, పడమర: సత్తెనపల్లి వెంకటేసు మరియు ఇతరుల ఇల్లు మరియు స్థలం - 23.6 అడుగులు, ఉత్తరం: బి మార్క్ షేర్ కు చెందిన ఇల్లు మరియు స్థలం- 40.6 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో 4 1/2 వెడల్పు గల మార్గం మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 705/2008, తేది: 16.06.2008 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రీ, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపుర గ్రామం, ఆర్.ఎస్. నెం. 429, 233.27 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉత్తర వైపున డోర్ నెం. 5-10, 120.67 చ॥గ॥ల స్థలం, దీనిలో 416 చ॥గ॥ల స్థలంతో కూడిన భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 4 1/2 అడుగుల వెడల్పు మార్గం - 25.6 అడుగులు, దక్షిణం: షేక్ అలీమ్ భాషా (దరఖాస్తుదారు) ఆస్తి - 40.6 అడుగులు, పడమర: సత్తెనపల్లి వెంకటరావు మరియు ఇతరుల ఇల్లు మరియు స్థలం - 27.1 అడుగులు, ఉత్తరం: రోడ్డు 42.3 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 120.67 చ॥గ॥ల స్థలం విస్తీర్ణం మరియు అన్ని సాధారణ మరియు సాధారణ హక్కులతో సహా పైన పేర్కొన్న రెండు పత్రాల ద్వారా కవర్ చేయబడిన మొత్తం స్థలం 233.27 చ॥గ॥ల స్థలం. | | |
| 8 | **1. శ్రీ ఇసారపు దుర్గా ప్రసాద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఇసారపు రమణ ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి ఇసారపు గంగ లక్ష్మి ...2వ సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 10-75, సీతంపేట, ధర్మవరం, ప్రత్తిపాడు, ఆంధ్రప్రదేశ్ - 533430. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000307.** | 10-07-2025 రూ. 12,29,843/- | 03-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు, ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో ఉన్న సర్వే నెం. 66/1 లో 300 చ॥గ॥లు లేదా 252 చ॥మీ॥ల ఖాళీ స్థలం విస్తీర్ణముతో ఇంటి డి. నెం. 9-218 సమీపాన ఉన్న యావదాస్తి. సరిహద్దులు: పార్టీషన్ డీడ్ లోని ఆస్తి సరిహద్దులు: తూర్పు: 40 అడుగులు: రాజవీధి, పడమర: 40 అడుగులు: ఊట వీర నాగేశ్వరరావు మరియు ఇతరుల మిగిలిన స్థలం, ఉత్తరం: 67.6 అడుగులు: ఊట వీర నాగేశ్వరరావు మరియు ఇతరుల మిగిలిన స్థలం, దక్షిణం: 67.6 అడుగులు: మాదిగపల్లి నాగేశ్వరరావు పశువుల షెడ్డు, పైన ఉన్న సరిహద్దుల లోపల 300 చ॥గ॥లు లేదా 252 చ॥మీ॥ల ఖాళీ స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో, | | |
| 9 | **1. శ్రీ చంద్ర రావు కల్నీడి ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాణీ కల్నీడి ...సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 7-110, మధ్యనపు వారి గూడెం, టి. నరసాపురం మండలం, తిరుముల దేవి పేట, పశ్చిమ గోదావరి, రామండ్రి, ఆంధ్రప్రదేశ్ - 534467. **రుణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000752.** | 10-07-2025 రూ. 8,36,562/- | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి సబ్ రిజిస్ట్రార్, టి నరసాపురం మండలం, తిరుమలాదేవిపేట పంచాయతీ, తిరుమలదేవిపేట-మధ్యాహ్నపువారి గూడెం, ఆర్.ఎస్. నెం. 340/1లో ఎ. 0-07 సెంట్లు = 339 చ॥గ॥లు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మధ్యాహ్నపు వెంకట దుర్గారావు స్థలం, పడమర: తోట వెంకటేశ్వరరావు స్థలం, ఉత్తరం: తోట వెంకటేశ్వరరావు ప్యాసేజ్ స్థలం. విస్తీర్ణం: 339 చ॥గ॥ల స్థలం. | | |
| 10 | **1. శ్రీ బొల్లం కాశి బాబు ...రుణగ్రహీత, 2. శ్రీమతి బొల్లం స్వప్న ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 4-98, పిఠాపురం మండలం, వెల్దుర్తి, ఆంధ్రప్రదేశ్ - 533445. **రుణ ఖాతా నెంలు. AP/RJM/KKND/A000000131.** | 10-07-2025 రూ. 11,57,914/- | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ, వెల్దుర్తి గ్రామ పంచాయతీ, వి. దొంతమూరి గ్రామం, సర్వే నెం. 33/1 లో 151.66 చ॥గ॥ల ఖాళీ స్థలం విస్తీర్ణముతో దక్షిణం వైపున 305.4 చ॥గ॥ల స్థలంతో అప్పటి మంగళూరు టైల్డ్ ఇల్లు డి.నెం. 4-108 కలిగిన ఉన్న పూర్తిగా కూల్చివేసి ఖాళీ ఉన్న స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 35 అడుగులు: బొల్లం చంటిబాబుకి చెందిన ఇల్లు, స్థలం, పడమర: 35 అడుగులు: గల్లా అన్నవరంకి చెందిన ఇల్లు, ఉత్తరం: 39 అడుగులు: కొంతవరకు సి షెడ్యూల్ వాటా, కొంతవరకు 5 అడుగలు వెడల్పు ఉమ్మడి మార్గం,దక్షిణం: 39 అడుగులు: చినిపిల్ల కృష్ణకి చెందిన స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులలో 151.66 చ॥గ॥ల ఖాళీ స్థలం మరియు అన్ని రకాల సౌలభ్య హక్కులు మొదలైనవి. | | |
| 11 | **1. శ్రీ ముప్పల భాస్కర రావ్ తండ్రి సత్యనారాయణ ...రుణగ్రహీత, 2. శ్రీ ముప్పల సత్తిబాబు తండ్రి సత్యనారాయణ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం. 0-01, పెద మల్లం, బుచ్చయ్యపేట మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531036. **రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000024.** | 08-01-2024 రూ. 5,27,871/- | 05-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్ఆర్ఓ చౌడవరం పరిధి, విశాఖపట్నం జిల్లా, బుచ్చాయపేట మండలం, మల్లం గ్రా॥ వద్ద కరెంట్ సర్వీస్ నెం.000162, సర్వే నెం. 215తో కవర్‌చేయబడిన 234.33 చ॥గ॥లు లేదా 196.837 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 552 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఆర్‌సిసి స్లాబ్ ఇంటి డోర్ నెం. 0-01 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గంగునాయుడు ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: బొట్ట మారాజ ఖాళీ స్థలం, దక్షిణం: బొట్ట రాజ బాబు ఖాళీ స్థలం. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 06.11.2025 (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

### సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి



**విజయవాడ, నవంబర్5(నినాదం):** కార్తీకపౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్రస్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై.. ఏసీబీ దాడులు

### ఆరోపణలు రావడంతో మూకుమ్మడిగా సోదాలు

**అమరావతి, నవంబర్5(నినాదం):** ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.



## అభినందనలు కాదు... ప్రోత్సాహం అందించండి !

**సంపాదకీయం**

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచ స్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడిరచారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడిరచడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్`19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రిరక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరఫున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్`ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండిరగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడిరచిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమీమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**

హైదరాబాద్/విజయవాడ : తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

**న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమాక్రట్లు**
**న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ**
**వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ**
**ఇద్దరూ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే కావడం విశేషం**




**న్యూయార్క్, నినాదం:**

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు.

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలు పొందారు. హష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత`అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడిరది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయవాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టి పెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ కలిసొచ్చి మమ్‌దానీ విజయం సాధించారు.

## కెనడాలోనూ తిరోగమన చర్యలు

**న్యూఢిల్లీ, నినాదం:**

భారతీయులకు జారీచేసిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అమెరికా తరవాత అంతో ఇంతో ఆశగా ఉన్న కెనడాలో సైతం ఈ మధ్యజాత్యహంకారం పెరగింది. దీంతో పార్లమెంట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న ఓ బిల్లు ప్రకారం కొవిడ్`19 వంటి మహమ్మారి లేదా యుద్ధ సమయాలలో విదేశీయులకు మంజూరు చేసే తాత్కాలిక వీసాలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే కెనడా ప్రభుత్వం మాత్రం ప్రత్యేకించి కొన్ని దేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ అధికారాలను ప్రయోగించాలని భావిస్తున్నట్లు సీబీసీ న్యూస్ వెల్లడిరచింది. విధానంలోని లోపాలను ఉపయోగించుకుని మోసపూరితంగా తాత్కాలిక వీసాలు పొందకుండా అడ్డుకునే అధికారాలను కూడా ఈ బిల్లులో పొందుపరచాలని కెనడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇమిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ), కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్(సీబీఎస్‌ఏ) నివేదికలను ఉటంకిస్తూ సీబీసీ తెలిపింది. కెనడా ప్రభుత్వం ప్రత్యేకంగా భారత్, బంగ్లాదేశ్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొంది. తాత్కాలిక నివాసులలో ఉద్యోగులు, అంతర్జాతీయ విద్యార్థులతోపాటు సందర్శకులు కూడా ఉంటారు. కెనడా సరిహద్దులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్‌కు సమర్పించింది. సంబంధిత మంత్రికి అపారమైన అధికారాలను కట్టబెట్టే స్టాం గ్ బార్డర్స్ బిల్లుకు లిబరల్ ప్రభుత్వం ఆమోదించిన పక్షంలో వీసా దరఖాస్తులు భారీ స్థాయిలో రద్దయ్యే అవకాశం ఉందని ఇమిగ్రేషన్ న్యాయవాది సుమిత్ సేన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత, తాత్కాలిక వలసలకు అడ్డుకట్ట వేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం కోసం వేచి ఉంది.కెనడా కళాశాలల్లో చదువుకునేందుకు పర్మిట్ల కోసం వచ్చిన భారతీయ దరఖాస్తులలో దాదాపు 74 శాతం దరఖాస్తులు ఈ ఏడాది ఆగస్టులో తిరస్కరణకు గురైనట్లు రాయిటర్స్ వెల్లడిరచింది. దశాబ్ద కాలంగా కెనడాలో చదివే అంతర్జాతీయ విద్యార్థులలో అత్యధికులు భారతీయులే ఉంటున్నారు. అయితే ఈ ఏడాది ఆగస్టులో వీసా దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులలో కూడా భారతీయులే అత్యధికంగా ఉండడం గమనార్హం.2023 ఆగస్టులో సుమారు 32 శాతం దరఖాస్తులు మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. కెనడా ప్రభుత్వం ఈ నెలలోనే తన ఇమిగ్రేషన్ ప్రణాళికను వెల్లడిరచనున్నది. దేశంలోకి విదేశీయుల ప్రవేశాన్ని తగ్గించాలని ప్రభుత్వంపై దేశీయంగా ఒత్తిడి పెరుగుతున్నది. జారీ అయిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేసేందుకు ప్రభుత్వానికి అధికారాలు కట్టబెట్టే బిల్లుపై 300కి పైగా పౌర సంఘాలు తీవ్ర నిరసన తెలియచేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేయడం ద్వారా కెనడా ప్రభుత్వానికి దేశంలో ఉంటున్న విదేశీయులందరినీ ఇక్కడి నుంచి తరలించే అధికారాలు లభిస్తాయని ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేసే అధికారాన్ని పొందడం ద్వారా ప్రభుత్వం పెరిగి పోతున్న పెండిరగ్ వీసా దరఖాస్తుల సంఖ్యను తగ్గించాలని భావిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులను ఉటంకిస్తూ బీబీసీ తెలిపింది.

ఆశ్రయం కోరుతూ భారతీయులు సమర్పిస్తున్న దరఖాస్తులు భారీగా పెరిగిపోవడమే భారతీయులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 2023 మేలో కేవలం నెలకు 500 లోపలే ఈ దరఖాస్తుల సంఖ్య ఉండగా 2024 జూలైలో ఇది దాదాపు 2,000కి పెరిగిపోయింది. 2023 జూలై చివరి నాటికి వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ సగటు సమయం 30 రోజులు ఉండగా మరుసటి సంవత్సరానికి అది 54 రోజులకు పెరిగింది. ఈ కారణంగా వీసా ఆమోదాలు 2024లోనే బాగా తగ్గిపోయాయి. జనవరిలో 63 వేల దరఖాస్తులను ఆమోదించగా జూన్‌లో అది 48 వేలకు పడిపోయింది.

**రైతు భరోసా ఫైల్ మర్చిపోయారా?**

## హామీలు గాలికొదిలి.. మా పెట్టుబడి ఎప్పుడు?

తెలంగాణ అన్నదాతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా హామీ, ఇప్పుడు సీఎం కార్యాలయంలోని దుమ్ము పట్టిన ఫైల్‌లా మరుగున పడిపోయింది. మార్చిలో మొదటి విడత ఇచ్చి, ఆ తర్వాత 'ఆరు నెలలకు ఒకసారి' అనే కీలక హామీని ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేయడంపై రైతాంగం అగ్గి మీద గుగ్గిలమవుతోంది. పెట్టుబడి సాయం ఎండమావిగా మారడంతో, రైతులు ఈ పథకాన్ని 'భరోసా కాదు, భ్రమ' అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతు భరోసా కాదు, రైతు దగా; హామీలకు ఆరు అడుగులు

ప్రస్తుతం రాష్ట్రంలో కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. ఈ అత్యవసర పరిస్థితుల్లో పెట్టుబడి సాయం అందితేనే నష్టాల నుంచి కొంతయినా ఉపశమనం లభిస్తుంది. కానీ, ప్రభుత్వం మాత్రం నిధుల విడుదలలో నిస్సిగ్గు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు, అధికారంలోకి వచ్చాక చుక్క నీరులేని బావిలో వేసిన గొంతులా తయారయ్యాయని రైతులు విమర్శిస్తున్నారు. 'ఆరు నెలలకు ఒకసారి' అన్న హామీని ఉల్లంఘించడం ద్వారా, ఈ ప్రభుత్వం కేవలం నిబంధనను ఉల్లంఘించడమే కాదు, రైతుల విశ్వాసాన్ని కూడా బలిపెడుతోంది.

గత ప్రభుత్వ హయాంలో నిధులు ఆలస్యమైనా, ఇంతగా భ్రమలు కల్పించలేదని, ఈ ప్రభుత్వం తమ ఆశలతో ఆడుకుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పెట్టుబడికి రైతు పడే కష్టాలు పాలకులకు పట్టవా? రైతు భరోసా ఫైల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏ ఉద్దేశంతో మర్చిపోయారు? లేక ఆర్థిక శాఖ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందా? అనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిధులు ఎక్కడ? పాలకుల పర్సులోనా?

రైతు భరోసా పథకానికి కేటాయించిన వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఎక్కడికి మళ్లిందో ప్రభుత్వం ప్రజలకు వెంటనే స్పష్టం చేయాలి. ఆర్థిక ఇబ్బందుల పేరు చెప్పి, రైతులకు దక్కాల్సిన పెట్టుబడి సాయాన్ని గోల్ మాల్ చేశారా? అనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలు కోసం, ఇతర పథకాలకు మళ్లించిన కారణంగానే రైతు భరోసా నిధుల విడుదల నిలిచిపోయిందని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి.

కేవలం రైతు భరోసా మాత్రమే కాదు, రైతు రుణ మాఫీకి సంబంధించిన హామీ అమలుపైనా స్పష్టత లేదు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఆ ప్రక్రియలో కూడా తీవ్ర జాప్యం చేస్తోంది. ఒకవైపు కొత్త రుణాల కోసం బ్యాంకులు రైతులకు మొండిచేయి చూపిస్తున్నాయి. మరోవైపు, రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందో తెలియక రైతులు వడ్డీల భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ రెండు కీలకమైన ఆర్థిక భరోసాల విషయంలో ప్రభుత్వ వైఫల్యం, రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిజమైన చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది.

ఉపాధి కోసం గల్ఫ్‌కు, భరోసా కోసం ఆందోళనకు

రైతు భరోసా నిధులు సకాలంలో అందకపోవడం వల్ల, రైతుల ఆర్థిక కష్టాలు రెండింతలు అవుతున్నాయి. పంట నష్టం కారణంగా అప్పుల పాలైన చిన్న, సన్నకారు రైతులు, మళ్లీ పెట్టుబడి కోసం అత్యధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడిన రైతు కూలీలు, యువత నిస్సత్తువతో ఉపాధి కోసం మళ్లీ గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే ప్రమాదం పెరుగుతోంది. రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ద్వారా వలసలను నిరోధించాల్సిన ప్రభుత్వం, ఇలా నిధులను ఆపివేయడం ద్వారా తెలంగాణ సమాజాన్ని వెనక్కి నెడుతోంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు; గ్రామీణ సామాజిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అంశం.

నిధులు ఆలస్యం చేయడం, రైతులకు అండగా నిలబడకపోవడం వల్ల, తీవ్ర నష్టాలు, అప్పుల భారం కారణంగా రైతులు ఆత్మహత్యల వైపు మొగ్గు చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రం రైతుల ఆత్మహత్యల విషయంలో మొదటి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆర్థిక భరోసాలను ఆలస్యం చేసి, రైతులను ఒంటరిగా వదిలేయడం పచ్చి నేరం. రైతులకు అండగా నిలబడకపోతే, ఈ వర్షాల నష్టం, వడ్డీల భారం కారణంగా మళ్లీ ఏ రైతు బిడ్డ ఆత్మహత్య చేసుకున్నా, దానికి పాలకులే ప్రత్యక్షంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

రైతు ఆగ్రహం – పాలకులకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో గుణపాఠం!

ప్రభుత్వం యొక్క ఈ నిస్సత్తువ, కేవలం ఆర్థిక తప్పిదం కాదు; ఇది రైతాంగంపై ఉద్దేశపూర్వకంగా చేసిన రాజకీయ హత్య. రైతు భరోసా, రుణమాఫీ వంటి కీలక హామీలను గాలికొదిలేసి, ఇతరత్రా అనవసర ఖర్చులకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాధన దుర్వినియోగానికి నిదర్శనం. తమ కష్టాలను పట్టించుకోని ఈ పాలకులకు, రైతులు త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పక గుణపాఠం చెబుతారని రైతు సంఘాల నాయకులు గట్టిగా శపథం చేస్తున్నారు. రైతును మోసం చేసిన ఏ ప్రభుత్వమూ ఎక్కువ కాలం మనజాలదు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే మౌనం వీడి, రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేయాలి. లేదంటే, వారి ఆరు గ్యారెంటీలలో 'రైతు భరోసా' అనేది ★★'ప్రభుత్వ విశ్వసనీయత భరోసా'★★ను పూర్తిగా కోల్పోవడానికి తొలిమెట్టు అవుతుంది.

ప్రభుత్వం వెంటనే నిధుల విడుదలకు కచ్చితమైన తేదీ ప్రకటించాలి. కేవలం ప్రకటనలు, సమీక్షలతో కాలయాపన చేయకుండా, నష్టాల్లో కూరుకుపోయిన రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం అందించి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. రైతు భరోసాపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రైతు సంఘాలు గట్టిగా హెచ్చరిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను తక్షణం విడుదల చేసి, అన్నదాతల కష్టాలకు అండగా నిలవకపోతే, అది కేవలం హామీ ఉల్లంఘన మాత్రమే కాదు, అన్నదాతకు చేసిన అక్షరాలా ద్రోహం అవుతుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

అవని

# మెంతి గింజలు స్త్రీల ఆరోగ్యానికి ఒక వరం

## మహిళలకు ప్రత్యేక ప్రయోజనాలు



మన వంటింట్లో రోజూ వాడే మసాలా దినుసుల్లో మెంతి గింజలు ఒకటి. ఈ చిన్న గింజలు మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మెంతి గింజల్లో పోషకాలైన ఫైబర్, ఐరన్, ప్రొటీన్, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి బలాన్నిస్తాయి. ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ కయాకల్ప్ హెర్బల్ క్లినిక్ నిపుణులు డాక్టర్ రాజ్‌కుమార్ (డియుఎం) మాట్లాడుతూ, "ఆయుర్వేదంలో మెంతి గింజలకు ప్రత్యేక స్థానం ఉంది. సాధారణంగా వంటల్లో రుచి కోసం వాడే ఈ గింజలు అనేక ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి" అని తెలిపారు.

మెంతి నీరు లేదా టీ తాగడం వల్ల ఋతుస్రావ సమయంలో వచ్చే నొప్పులు, తిమ్మిరి తగ్గుతాయి. కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.

ప్రతిరోజూ ఉదయం నీటిలో నానబెట్టిన మెంతి గింజలను సేవించడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరానికి శక్తి వస్తుంది. మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా మన దగ్గరే అందుబాటులో ఉండే మెంతి గింజలు, మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

## హెర్బల్ టీలు...గుండెకు మేలు



జీవనశైలి మార్పులు, కొలెస్ట్రాల్ మందులు, వ్యాయామం అన్నీ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించ డానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. అయితే, అన్వేషించదగిన అనేక సహజ నివారణలు ఉన్నాయి. వీటిలో, హెర్బల్ టీలు అదనపు హృదయనాళ ప్రయోజనాలను పొందడానికి సులభమైన, ఆనందించదగిన మార్గంగా నిలుస్తాయి. యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, అవసరమైన పోషకాలతో నిండిన హెర్బల్ టీలు వెచ్చదనం, సౌకర్యాన్ని అందించడమే కాకుండా, కొలెస్ట్రాల్, రక్తపోటు నియంత్రణ గుండె ఆరోగ్యానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.



## మఖానా ఆరోగ్యానికి మంచిదే.. కానీ

మఖానా గురించి తెలియని వారుండరు. గతంలో పూజలు, పండుగలు, ఉపవాస దినాలలో ఎక్కువగా దీనిని తీసుకుంటూ ఉంటారు. కానీ నేటి కాలంలో ఆరోగ్య స్పృహ ఉన్న ప్రతి ఒక్కరూ మఖానాను తమ ఆహారంలో చేర్చుకుంటున్నారు. 'ఫాక్స్ నట్స్' , 'లోటస్ సీడ్స్' అని పిలువబడే ఈ ఆహారాన్ని సూపర్‌ఫుడ్ అని కూడా అంటారు. ఎందుకంటే ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. కానీ మఖానాతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొందరికి ఇది తీవ్ర హాని తలపెడుతుంది. ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

**మఖానా ఎవరికి డేంజరంటే..**

**కిడ్నీ రోగులు**

మఖానాలో పొటాషియం అధికంగా ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారి శరీరంలో పొటాషియంను సరిగ్గా తొలగించలేవు. ఫలితంగా హృదయ స్పందన సక్రమంగా ఉండక బలహీనంగా మారుతుంది. ఇది ఇతర తీవ్రమైన సమస్యలకు కూడా దారితీస్తుంది.

**డయాబెటిక్ రోగులు**

మఖానాను తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారంగా పరిగణిస్తున్నప్పటికీ.. దీన్ని పెద్ద పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కాబట్టి, డయాబెటిక్ రోగులు దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవడం ఉత్తమం.

**జీర్ణ సమస్యలు**

మఖానాలోని ఫైబర్ చాలా మంది ఓ వరం భావించినప్పటికీ, వీటిని ఎక్కువగా తినడం వల్ల అపానవాయువు, గ్యాస్, మలబద్ధకం సమస్యలు పెరుగుతాయి. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

**అలెర్జీ**

కొంతమంది శరీరాలు అలెర్జీ ప్రతిచర్యను కలిగి ఉంటాయి. ఇలాంటి వ్యక్తులు మఖానాతో తయారు చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. దీని వల్ల దురద, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. అందువల్ల వీరు వీటిని తినడం మానేయాలి.

**బరువును నియంత్రణ**

మఖానాను వేయించేటప్పుడు దానికి నెయ్యి, నూనె లేదా ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఇందులోని అదనపు కొవ్వు, కేలరీలు బరువు పెరగడానికి దారి తీస్తాయి. కాబట్టి బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు మఖానా తినకపోవడమే మంచిది. మఖానా నిస్సందేహంగా పోషకమైన ఆహారం. కానీ అన్ని ఆహారాల మాదిరిగానే దీనికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. అందువల్ల ఎవరికైనా ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మఖానాను తినే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి.

# నాగులకుంట బాధితులకు న్యాయం చేయండి..!









**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 5 నినాదం:** ఎంత దుర్మార్గం .. ఎంత బరితెగింపు... ఒక చెరువుపై 80 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అర్ధరాత్రి నిండుకుండలా ఉన్న చెరువును తూము తలుపులు లేపి గేర్ బాక్స్ ఎత్తుకెళ్లి చెరువు ఖాళీ చేసిన దుర్మార్గులపై నామినేలుగా కేసు పెట్టి చేతులు దులుపుకున్నారు. చెరువు లేదు చేపలు లేక ఈ 80 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 80 కుటుంబాలు పిల్లలను వెంటేసుకొని గత సోమవారం ప్రజావాణికి తరలివచ్చారు. వీరిని దురదృష్టం వెంటాడింది.. ముగ్గురు కలెక్టర్లు స్థానికంగా లేకపోవడం వల్ల వెనుదిరిగారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిస్తే గ్రామంలో పంచాయతీ చేసుకోండి అంటూ ముఖం చాటేసారని బాధితులు చెప్తున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి గోడు వెళ్ళబోసుకుంటే ప్రభుత్వం మాదే గాని నా వద్ద అధికారం లేదని చెబుతున్నారు. 80 కుటుంబాల గోస ఎవరికి పట్టదా..? ఎమ్మెల్యే సంజయ్ గ్రామంలో పంచాయతీ చేసుకోవాలని ఎలా చెప్తారు..? నిండుకున్న చెరువును నీళ్లు ఖాళీ చేసిన దుర్మార్గుల వెనుక ఉన్న భూస్వాములు ఎవరు..?

వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామానికి చెందిన 80 ముదిరాజ్ కుటుంబాలు ఈ గ్రామంలోని నాగులకుంట చెరువుపై ఆధారపడి చేపల అమ్ముకొని బతుకుతున్నారు. 80 కుటుంబాలను కలిపి మత్స్య పారిశ్రామిక సంస్థగా రిజిస్టర్ అయింది. గత ప్రభుత్వంలోనూ ఉచిత చేపలు పంపిణీ చేయగా ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిగా నిండింది. ఉచిత చేపలు పంపిణీలో భాగంగా ఈ చెరువులో చేపలు పోయాల్సిన సమయానికి గ్రామంలోని కొంతమంది వ్యక్తులు తమ భూములు చెరువులో మునిగిపోయాయని నెపంతో అర్ధరాత్రి కిరాయి వ్యక్తులను పురుగులుపి చెరువు తూములను గేర్ బాక్సు ఎత్తు వెళ్లారు. చెరువులో చుక్క నీరు లేకుండా ఖాళీ అవడంతో సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆధారాలతో దొరికిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపారు. ఖాళీ అయిన చెరువు సంగతేంటి..? నీటితో మళ్ళీ నింపి చేపలు పంపిణీ చేయాలని ముదిరాజ్ కుటుంబాలు కోరుతున్నాయి. సమస్య పరిష్కారానికి గ్రామంలో సహకరించడం లేదని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబాల ఆరోపిస్తున్నాయి.. స్థానిక ఎమ్మెల్యేను కాదని కలెక్టర్ నుంచి ఎమ్మార్వో వరకు చర్యలు తీసుకొని దుస్థితి. ఈ నాగులకుంట సమస్యకు పరిష్కారం చూపాలని నాగునూరు గ్రామానికి చెందిన 80 కుటుంబాల ముదిరాజ్ సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నారు.




# భారత్‌లో ఓపెన్‌ఏఐ నియామకాలు




ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ ఇప్పుడు భారత మార్కెట్‌పై దృష్టి సారించింది. యూజర్ బేస్ పరంగా అమెరికా తర్వాత అతిపెద్ద మార్కెట్ కలిగిన భారత్‌లో తన సేవలను విస్తరించాలని చూస్తోంది. ముఖ్యంగా ఎంటర్‌ప్రైజ్ సెగ్మెంట్‌పై కన్నేసింది. ఇందులో భాగంగా భారత్‌లో ఇంజనీర్ల నియమకాలు ప్రారంభించింది. కంపెనీ ప్రతినిధులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఎంతమందిని నియమిస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వలేదు. ఓపెన్‌ఏఐ బిజినెస్ అప్లికేషన్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్ నారాయణన్, గ్లోబల్ అఫైర్స్‌కు హెడ్‌గా ఉన్న ప్రజ్ఞా మిశ్రా బెంగళూరులో తాజాగా జరిగిన ఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఓపెన్‌ఏఐ ఈ ఆగస్టులో భారత్‌లో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయగా.. తొలి ఏడాదిలో సమర్థమైన చిన్న టీమ్‌ను ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. ప్రస్తుతం సొల్యూషన్ ఇంజనీర్ల పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. బెంగళూరు వేదికగా కార్యకలాపాలను విస్తరించాలనే దిశగా కంపెనీ అడుగులు వేస్తోందని, డెవలపర్లతో సంబంధాలను బలపరచడమే తమ తదుపరి లక్ష్యమని అని నారాయణన్ అన్నారు. సంస్థ ఇప్పటికే బెంగళూరులో స్టార్టప్‌లతో అనుబంధాలను బలోపేతం చేస్తోందని మిశ్రా పేర్కొన్నారు.

GPT-5 విడుదల సందర్భంగా ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ అమెరికా తర్వాత భారత్ కంపెనీకి అతిపెద్ద మార్కెట్‌గా మారిందని వెల్లడించారు. ఇటీవలే ఓపెన్‌ఏఐ భారత్‌లో చాట్‌జీపీటీ గో ప్లాన్‌ను 12 నెలలపాటు ఉచితంగా అందించే ఆఫర్‌ను ప్రారంభించింది. ఇక భారత్‌లో 1 గిగావాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు కూడా సంస్థ సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి స్థానిక భాగస్వాములతో చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నియామకాలు చేపట్టింది. తన కెరీర్స్ పేజీలో పోస్టుల వివరాలను పొందుపరిచింది.

# పెర్‌ప్లెక్సిటీకి అమెజాన్ లీగల్ నోటీసులు..




**ఏఐ స్టార్టప్ పెర్‌ప్లెక్సిటీకి ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ నోటీసులు పంపించింది. సంస్థకు చెందిన ఏఐ ఆధారిత వెబ్‌బ్రౌజర్ కామెట్ ద్వారా అమెజాన్‌లో షాపింగ్ చేసుకునే సదుపాయాన్ని తక్షణమే నిలిపివేయాలని సూచించింది. దీనిపై పెర్‌ప్లెక్సిటీ సీఈఓ స్పందించారు.**

"అమెజాన్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నాం. దీనివల్ల అటు అమెజాన్, ఇటు మాకు ప్రయోజనం. కానీ, కామెట్ అసిస్టెంట్‌ను అమెజాన్‌లో బ్లాక్ చేయడమంటే మా యూజర్ల ప్రయోజనాలను దెబ్బతీయడమే అవుతుంది. " అని అరవింద్ శ్రీనివాస్ స్పష్టంచేశారు.

పెర్‌ప్లెక్సిటీకి చెందిన వెబ్‌బ్రౌజర్ కామెట్‌లో యూజర్లు బ్రౌజర్ ద్వారా తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేయొచ్చు. ఇందులోని ఏఐ ఏజెంట్ యూజర్ల తరఫున వెబ్‌సైట్లలో సెర్చ్ చేసి, కొనుగోళ్లు చేయగలదు. దీన్ని నిలిపివేయాలని పలుమార్లు అమెజాన్ హెచ్చరికలు జారీ చేసింది. పెర్‌ప్లెక్సిటీ స్పందించకపోవడంతో తాజాగా తమ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలో కామెట్ బ్రౌజర్‌లోని ఏఐ అసిస్టెంట్ వినియోగాన్ని నిలిపివేయాలంటూ లీగల్ నోటీసులు పంపింది. ఈ నోటీసును పెర్‌ప్లెక్సిటీ సైతం ధ్రువీకరించింది.కామెట్ ఏఐ ఏజెంట్ వల్ల షాపింగ్ అనుభవం దెబ్బతింటోందని అమెజాన్ తన లీగల్ నోటీసుల్లో పేర్కొంది. పర్సనలైజ్డ్ రికమెండేషన్లు ఇవ్వడంలో ఏఐ ఏజెంట్ విఫలమవుతోందని తెలిపింది. పైగా కామెట్ యూజర్ తరఫున షాపింగ్ చేస్తున్నప్పుడు తనను ఏఐ ఏజెంట్‌గా పేర్కొనడం లేదని, ఇది తమ నిబంధనలకు విరుద్ధమని పేర్కొంది. దీనిపై పెర్‌ప్లెక్సిటీ స్పందిస్తూ.. ఇది ఇంటర్నెట్ యూజర్లపై దాడిగా అభివర్ణించింది. కామెట్ ద్వారా షాపింగ్ చేయడం వల్ల యూజర్ల డేటాకు ఎలాంటి ముప్పు ఉండదని పేర్కొంది. యూజర్ల హక్కుల కోసం పెర్‌ప్లెక్సిటీ పనిచేస్తుందని స్పష్టంచేసింది.

# ఊపందుకున్న వాణిజ్య వాహన రంగం

## ఏసీఎంఐఐఎల్ నివేదిక..!



భారతదేశ వాణిజ్య వాహన రంగం అక్టోబర్‌లో ఊపందుకున్నది. ప్రభుత్వం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగవంతం కావడం, పండుగ సీజన్‌లో లాజిస్టిక్స్ డిమాండ్ పెరగడం ఈ వృద్ధికి దోహదపడింది. ఏసీఎంఐఐఎల్ నివేదిక ప్రకారం.. దాదాపు అన్ని ప్రధాన ఆటో కంపెనీల పనితీరు మారింది. ఇది సరుకు రవాణా కార్యకలాపాలు, దేశ ఆర్థిక వ్యవస్థ రెండూ బలమైన స్థితిలో ఉన్నాయని సూచిస్తుంది. టాటా మోటార్స్ అక్టోబర్‌లో మొత్తం వాణిజ్య వాహన అమ్మకాల్లో 9.5 శాతం పెరుగుదలను నమోదైనట్లుగా పేర్కొంది. వరుసగా నాలుగు త్రైమాసికాల తర్వాత వృద్ధిని నమోదు చేయడం ఇది వరుసగా రెండోసారి. భారీ, చిన్న వాణిజ్య వాహన విభాగాలు రెండూ సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేయగా, ప్యాసింజర్ క్యారియర్ వాహనాల అమ్మకాలు 12.3 శాతం పెరిగాయి. కంపెనీ ఎగుమతులు కూడా 56.2 శాతం నమోదుకావడం అంతర్జాతీయ మార్కెట్‌లో కంపెనీ ఉనికిని మరింత బలోపేతం చేశాయి.


మహీంద్రా అండ్ మహీంద్రా అక్టోబర్‌లో మొత్తం వాణిజ్య వాహన అమ్మకాల్లో 14 శాతం పెరిగాయని పేర్కొంది. 2 టన్నుల నుంచి 3.5 టన్నుల బరువున్న తేలికపాటి వాణిజ్య వాహనం విభాగంలో బలమైన డిమాండ్ ఉండడంతో అమ్మకాలు పెరిగినట్లుగా చెప్పింది. నివేదిక ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పండుగలకు కాలానుగుణ డిమాండ్ కంపెనీ పనితీరును బలోపేతం చేశాయి. అయితే, మీడియం, హెవీ ట్రక్-బస్సు విభాగం 1.5 శాతం పడిపోయాయి. కార్గో, ప్యాసింజర్ విభాగాల్లో డిమాండ్ పెరగడంతో అక్టోబర్‌లో ఎస్ఎంఎల్ ఇసుజు 32.2 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది. అశోక్ లేలాండ్ అమ్మకాలు కూడా 16.4 శాతం పెరిగాయి.ఎంఅండ్‌హెచ్‌సీవీ విభాగం 15.5 శాతం, ఎల్‌సీవీ విభాగం 17.8 శాతం వృద్ధి చెందాయి. పండుగ డిమాండ్, రోడ్డు నిర్మాణ కార్యకలాపాలు పెరగడం, గత సంవత్సరం నుంచి బలహీనమైన బేస్ ఎఫెక్ట్ కంపెనీ వృద్ధిని పెంచాయి. ఎగుమతులు కూడా 21.2 శాతం పెరిగాయి. ఇక ఐషర్ మోటార్స్ వీఈసీవీ విభాగం అక్టోబర్‌లో 13.2 శాతం పెరిగాయి. ఇది గత సంవత్సరం తర్వాత గణనీయంగా అమ్మకాలు పెరిగాయి. దేశీయ అమ్మకాలు 6.9 శాతం పెరగ్గా.. ఎగుమతులు రికార్డు స్థాయిలో 133.7 శాతానికి దూసుకెళ్లాయి. తేలికపాటి, మధ్యస్థ డ్యూటీ ట్రక్, బస్సుల విభాగాల్లో డిమాండ్ పెరుగుతూనే ఉంది. అక్టోబర్ పనితీరు వాణిజ్య వాహన పరిశ్రమ కోలుకోవడానికి నిదర్శనమని నివేదిక పేర్కొంది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులు, పెరిగిన సరుకు రవాణా, సెలవులకు కాలానుగుణ డిమాండ్ ఈ రంగాన్ని ఉత్తేజ పరిచాయని నివేదిక తెలిపింది. రాబోయే నెలల్లో కూడా ఇదే ఊపు కొనసాగే అవకాశం ఉందని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## భారత్‌లో టెస్లా కొత్త అధిపతిగా శరద్ అగర్వాల్



అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన దిగ్గజ సంస్థ టెస్లా భారత కార్యకలాపాలకు కొత్త అధిపతిని నియమించింది. లంబోర్గినీ ఇండియా కంపెనీ మాజీ హెడ్ శరద్ అగర్వాల్‌ను టెస్లా ఇండియా హెడ్‌గా నియమించినట్లు సమాచారం. భారత మార్కెట్లో తన ఉనికిని మరింత బలపరుచుకునేందుకు టెస్లా ప్రయత్నిస్తున్న దశలో ఈ నియామకం జరిగినట్టు తెలుస్తోంది. లంబోర్గినీ తర్వాత శరద్ అగర్వాల్ మహీంద్రా, మహీంద్రా యూనిట్ క్లాసిక్ లెజెండ్స్‌లో చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా పనిచేశారు. మరోవైపు టెస్లా ఈ ఏడాది జులైలో ముంబయిలో తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఆగస్టులో దిల్లీ ఏరోసిటీలో రెండో సెంటర్‌ను ప్రారంభించింది. జులైలో పరిచయం చేసిన మోడల్ వై కార్ల డెలివరీలను కూడా కంపెనీ ఇప్పటికే ప్రారంభించింది. ఈ నేపథ్యంలో భారత్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఇండియా హెడ్‌ను నియమించింది.

## బిట్ కాయిన్ దారుణ పతనం



ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ విలువ దారుణంగా పతనమైంది. గత కొన్ని నెలలుగా దూసుకెళ్లిన ఈ క్రిప్టో ఒక్కసారిగా క్రాష్ అయింది. మంగళవారం (నవంబర్ 4) లక్ష డాలర్ల మార్కు దిగువకు పడిపోయింది. క్రిప్టో మార్కెట్ విస్తృత క్షీణత కారణంగా 7.4 శాతం పడిపోయి ఐదు నెలల కనిష్ట స్థాయి 96,794 (రూ.85.83 లక్షలు) డాలర్ల వద్దకు వచ్చింది. ఇటీవల జోరుమీదున్న బిట్ కాయిన్ సరిగ్గా నెల క్రితం అక్టోబర్ 6న రికార్డు స్థాయిలో 126,000 డాలర్లను తాకింది. అక్కడి నుంచి తాజాగా 20% కంటే పైగా పతనమైంది. గత జూన్ తర్వాత బిట్ కాయిన్ లక్ష డాలర్ల మార్కు దిగువకు పడిపోవడం ఇదే మొదటిసారి.

## చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ



**కాప్రా, నవంబర్ 5 ( నినాదం) :** కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ కి చెందిన తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో గాయపడి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న వెన్నెలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి ఆస్పత్రి కి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించే విధంగా చేయడం జరిగింది. ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, నవంబర్ 5 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్, ఎస్ వి.నగర్ కాలనీలో సిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి సహకారంతో, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొని సిఎం నిధులతో పనులు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ పరిశీలించారు. సంవత్సరాలుగా దారి నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసుల విన్నపం మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు 11వ జోనల్ మీట్ ప్రారంభం



**వికారాబాద్, నవంబర్ 5(నినాదం ):** నేడు జిల్లా కేంద్రంలోని అంతగిరిపల్లి నేడు 11 వ జోనల్ మీట్ ను శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చిఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్యే లు కాలె యాదయ్య, రాంమోహన్ రెడ్డి,లు ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించ నున్నట్లు ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రామాదేవి తెలిపారు. ఈ క్రీడా పోటిల్లో 1200 మంది విద్యార్థులు ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

### రాజకీయ, విద్య, వ్యాపార రంగాల్లో

## యాదవులు ఉన్నతస్థాయిలో ఉండాలి

### ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ ముత్యాల పోచమ్మ టెంపుల్ దగ్గర సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.జక్కుల చింటు యాదవ్ జక్కుల బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ వేడుకలలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నమ్మినా వారి కోసం ఎంత కష్టమొచ్చిన, నష్టమొచ్చిన యాదవులు అండగా నిలబడతారు అన్నారు. భవిష్యత్ తరానికి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాలి అని రాజకీయ,విద్య,వ్యాపార రంగాల్లో యాదవులు ఉన్నత స్థాయిలో ఉండాలి యాదవుల ఐక్యతకు నిదర్శనం సదర్ సమ్మేళనం పండుగ అన్నారు సమాజ ఐక్యతే అందరికి బలమైన శక్తి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రా ఎన్‌క్లేవ్ పార్క్ స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించండి

### హైడ్రా అధికారి రంగనాథన్ స్వయంగా అవకాశం ఇవ్వాలని కాలనీవాసుల విజ్ఞప్తి






**అల్వాల్, నవంబర్ 5 (నినాదం):** ప్రభుత్వం కాలనికి ఆమోదించిన ప్రజా పార్కు భూమిని, అక్రమ ఆక్రమణల మరియు రాజకీయ జోక్యాల నుండి రక్షించాలని వజ్రా ఎన్‌క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలని వాసులు విజ్ఞప్తి చేసారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి వజ్రా ఎంక్లేవ్ లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. వజ్రా పార్క్ భూమి జిహెచ్ఎంసి అధికారిక లేఅవుట్‌లోనే ప్రజా ఉపయోగం కోసం కేటాయించ బడిందని, దానిని ఆపేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ప్రజల హక్కులను తుంచుతున్నాయనీ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సదుపాయాల కోసం దశాబ్దాల నుండి పోరాటం సాగుతుందని, అల్వాల్ మండలంలోని సర్వే నంబర్లు 15, 16లో ఉన్న వజ్రా ఎన్‌క్లేవ్ మొత్తం 24 ఎకరాలు 22.6 గుంటలు విస్తీర్ణంలో 1993 సంవత్సరంలో అసోసియేషన్ ఏర్పాటు చేసి, తద్వారా కాలనీకి రోడ్లు, డ్రెయినేజ్, తాగునీటి సదుపాయం వంటి మౌలిక సదుపాయాల కోసం దశాబ్దాలుగా పోరాడామన్నారు. 2022లో ప్రారంభమైన ఆక్రమణల తొలగింపు చర్యల అనంతరం, కాలనీ కమిటీ జిహెచ్ఎంసి అధికారులకు పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదన సమర్పించిందన్నారు. చిన్న పిల్లలు రోడ్డుపై ఆడుతూ ప్రమాదాలకు గురైన నేపథ్యంలో సురక్షితమైన ఆట స్థలం అవసరం ఉందని స్పష్టం చేసింది. తదుపరి ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మొదలైన వారిని పలుమార్లు కలసి విజ్ఞప్తులు చేసిన అనంతరం, జిహెచ్ఎంసి “వజ్రా పార్క్” అభివృద్ధికి ఆమోదం తెలిపిందని, నిధులు మంజూరు చేసి, కాంట్రాక్టర్ తో పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. పార్క్ పనులు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే, కొందరు వ్యక్తులు తమ వద్ద నకిలీ “గిఫ్ట్ డీడ్” ఉందని చెబుతూ పనులు ఆపివేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా అధికారులు మరియు కాలనీ సంక్షేమ సంఘం పరిశీలనలో ఆ డాక్యుమెంట్ నమోదు కానిదని, చట్టబద్ధత లేనిది కాగా, దానిలో స్పష్టంగా “సమర్పణ కోసమే, ఆక్రమించుకోరాదని” పేర్కొనబడిందన్నారు. గతంలో ప్లాట్లు అమ్మిన జిపిఏ హోల్డర్‌కి ఆ భూమిపై ఏ హక్కు లేకుండా, 1996లో తప్పుడు పత్రం జారీ చేశారని రుజువైందని. కాలనీ కమిటీ సభ్యులు స్పష్టంగా తెలిపినట్లుగా, ఈ భూమి జిహెచ్ఎంసి ఆమోదించిన లేఅవుట్‌లోని ప్రజా పార్క్ కోసం కేటాయించిన ఖాళీ స్థలం మాత్రమే అని వివరించారు. రాజకీయ జోక్యం మరియు అధికారుల విరుద్ధ ఆదేశాలతో.. జిహెచ్ఎంసి ఆమోదం ఉన్నప్పటికీ, కొంతమంది రాజకీయ నాయకులు మరియు అధికారులు అనుచిత జోక్యం వల్ల పనులు నిలిచిపోయాయని వివరించారు. సీఎం ప్రజావాణి ద్వారా వెల్లడైన వివరాల ప్రకారం, జిహెచ్ఎంసి 133 డివిజన్ 133 మచ్చ బొల్లారం కార్పొరేటర్ స్వయంగా జిహెచ్ఎంసి అధికారులకు పార్క్ పనులు ఆపాలని లేఖ ఇచ్చినట్లు తేలిందని, ఈ చర్యతో 5,000కి పైగా నివాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పార్క్ చుట్టూ ఉన్న ఆక్రమణలు 10 రోజుల్లో కూల్చి, ఫెన్సింగ్ చేయాలని ఆదేశించినప్పటికీ, మరో అధికారి శ్రీకాంత్ (%రాజు%) అసోసియేషన్‌కి “మూడు ఖాళీ ప్లాట్లు ఆక్రమణదారులకి ఇవ్వండి, లేకపోతే పార్క్ పనులు నిలుస్తాయని హెచ్చరించారని కాలనీ కమిటీ సభ్యులు ఆరోపించారు. పార్క్ అభివృద్ధికి మద్దతు ఇస్తున్న నివాసితులపై దాడులు, బెదిరింపులు, ఇళ్ళను తగలబెట్టేస్తామనే హెచ్చరికలు అందాయని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వజ్రా ఎన్‌క్లేవ్ అసోసియేషన్ పారదర్శకతతో జిహెచ్ఎంసి, హైడ్రా అధికారిక పత్రాలను మీడియా ద్వారా సమర్పించారు. ఇవన్నీ జిహెచ్ఎంసి నుండి సమాచార హక్కు దరఖాస్తులపై అధికారికంగా అందిన పత్రాలని స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి ఆమోదం ఉన్న మా కాలనీ పార్క్ అభివృద్ధి పనులు వెంటనే పునఃప్రారంభించేందుకు అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మేము ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కానివాళ్ళమని, మా పిల్లలు, భవిష్యత్తు తరాల కోసం కాలని పార్క్ భూమిని రక్షించండని కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కోరారు.

## సుప్రీం జడ్జిమెంట్ జర్నలిస్టులకు వర్తించదు

### ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్ల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు

### గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్05,(నినాదం):** కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని,గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, నవంబర్ 5 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని మ్యాన్ హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉండేలా చూడాలని, హెవీ వెకిల్స్ వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని తెలిపారు. రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, దాస్, మురళీ చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీడిమెట్ల వాసులు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందన్నారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని హాబీబ్, ఫాతిమా నగర్ లో ఇంటి ఇంటికి ఎన్నికల పత్రాలు పంచుతు ప్రచారం చేస్తున్న బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాటం ఫలించింది






### సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం

### బిజెపి నేతలు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌పై ఇరుకు బ్రిడ్జి కారణంగా రెండు దశాబ్దాలుగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రతి ఎన్నికల సమయంలో ప్రజా మోసంగా ఉపయోగించుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, 2018లో రెండు కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని విజయం సాధించారు. తరువాత 2022లో ఎస్ ఆర్ డి పి పథకం లో బ్రిడ్జి నిర్మాణం కోసం 56 కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు.ప్రజల సమస్యను నిర్లక్ష్యం చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులు గత సంవత్సరం నుండి అనేక పర్యాయాలు స్టీల్ బ్రిడ్జ్ వద్ద ధర్నాలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముట్టడి వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జి హెచ్ ఎం సి కమిషనర్, ఎస్ ఆర్ డి పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి పలు ఫిర్యాదులు సమర్పించారు. బిజెపి నేతలు ఆకుల సతీష్ టీం సభ్యులు చేసిన నిరంతర పోరాటం ఫలితంగా నవంబర్ 5న జి హెచ్ ఎం సి అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించడం ఒక ప్రజా విజయంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ రెండు సార్లు అధికారంలో ఉన్నా, నిధులు ఉన్నా, ప్రజల కోసం పనులు చేయలేకపోయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. మా నిరంతర పోరాటం వల్లే ఈ రోజు పనులు ప్రారంభమయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి మేము ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉంటాం. భవిష్యత్తులో ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడమే కాకుండా, మాతో కలిసి నడిస్తే వాటిని త్వరగా పరిష్కరిస్తాం” అని తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్, రోడ్లలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, గుంతలు పూడ్చడం, అలాగే స్టీల్ బ్రిడ్జ్ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత సమయానికి పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.కార్యక్రమంలో కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, భీమ్ రాజు, చందు, లక్ష్మీపతి రాజు, వేముల రమేష్, మనీష్ సరోజ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ పాండుకు ఘన నివాళి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్ఎస్ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ ప్రధాన రహదారిలోని కెఎం. పాండు మార్గ్ లో నిర్వహించిన కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు 7వ వర్థంతి కార్యక్రమంలో ఆయన కుమారుడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, పార్టీ ముఖ్యఅన్నితలతో కలిసి బాపూ కె.ఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవిత పర్యాంతం కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేసిన మహోన్నత నాయకులు, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన చిరస్మరణీయ నేత కెఎం.పాండు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో నాడు కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న పాండు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ “జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటుచేయించి అభివృద్ధి చేసిన ఘనత పాండు కు దక్కుతుందన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అందరికీ విద్యా అందించాలని, నిరుపేదల విద్య కోసం అనునిత్యం తపించిన నాయకులు అని కొనియాడారు. కె ఎం పాండు ఆశయ సాధనలో భాగంగానే ఒకేషనల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు కుత్బుల్లాపూర్ లోని ఎంతోమంది నాయకులు కుత్బుల్లాపూర్ పాఠశాలలోనే విద్యనభ్యసిం చారన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం


### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

### ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన భీమ్ భరత్



**చేవెళ్ల నవంబర్ 05(నినాదం):** సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో మండల పరిధిలోని మీర్జాగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించడం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈ నేపధ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ప్రమర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి యజమాన్యాన్ని సూచించారు. నేపథ్యంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని, ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేను, అందుబాటులో లేకపోయినా అని ఆవేదన వ్యక్తం చేశారు.క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని కుటుంబాలకు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారు.బస్సు ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్?గ్రేషియా క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్ మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కేబుల్ రాజు కరణ్ గణేష్ బిక్షపతి నిరంజన్ గౌడ్ చిలుకూరు రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకపౌర్ణమి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అల్వాల్, నవంబర్5 నినాదం):** కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు దేవాలయాలు శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయినాయి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈనెల 25 నుండి జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సై చర్, వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**అల్వాల్, నవంబర్5 నినాదం):** కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో భక్తులతో కిటకిట లాడాయి. భక్తులు ప్రత్యేక దీపారాధన శివుని అభిషేకాలు. దర్శనార్థం బారులు తీరారు పోలీసు బందోబస్తు కల్పించారు. స్పటిక లింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు

## భక్తి శ్రద్ధలతో కార్తీకమాస పూజలు



**వికారాబాద్, నవంబర్ 5(నినాదం ):** జిల్లాలో ప్రజలు బుధవారం కార్తీక మాసం సందర్భంగా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్రమైన ప్రమిదలను ఏర్పాటు చేసి కార్తీక దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. జిల్లా కేంద్రం వికారాబాద్ బుగ్గరామ లింగేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళ భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధ లతో పూజలు చేశారు. జిల్లా పరిధిలోని ప్రధాన ఆలయాల్లో సహితం భక్తులు పూజలు చేశారు.

## శభాష్.... జమ్మికుంట పోలీస్..

**ఆర్ఓబి పై వడ్ల ట్రాలీ బోల్తా..**

**రైతుకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్న పోలీసులు..**



**జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం):** జమ్మి కుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తను ఆరు గాలం కష్టపడి ధాన్యాన్ని పండించిన వడ్లను జమ్మికుంట మార్కెట్కు తరలిస్తున్న తరుణంలో ట్రాక్టర్ అదుపుతప్పి జమ్మి కుంటలోని ఫ్లైఓవర్ పైన బస్తాలు కింద జారి పడిపోయాయి. దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతు సమాచారం అందు కున్న జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బం దిని ఘటన స్థలానికి పంపించారు. నిమిషాల్లో అక్కడికి చేరుకున్న ఎస్ఐ సతీష్ తన స్వయంగా వడ్ల బస్తాలు మోస్తూ ట్రాక్టర్ పై ఎక్కించారు. ఆపద కాలంలో రైతుకు సహాయం చేసిన జమ్మికుంట ఎస్సై సతీష్ శభాష్ పోలీస్ అనిపించుకున్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్



**కరీంనగర్, నవంబర్ 5(నినాదం):** కొత్త పెల్లి మండలం. కమాన్ పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్య క్షులు పంజాల స్వామి గౌడ్..ఈ సంద ర్భంగా స్వామి గౌడ్ మాట్లా డుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు వరమని ఇందుకు సహకరించి న మంత్రివ పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామశాఖ అధ్య క్షులు రుద్ర మనోహర్, మండల కార్య దర్శి మేడి శ్రీనివాస్,లబ్దిదారులు శంకర య్య, తదితరులు పోచవ్వ పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీలకు మాణికేశ్వర్ ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 5(నినాదం):** ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఈ క్రీడలో పాల్గొనాలని చాలామంది ఉత్సాహం చూపుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నోస్కూల్‌లో విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యే కంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్నిరంగాలలో అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందని, కావలసిన వసరులను సమకూర్చి వారిని విజేతలుగా తీర్చిదిద్దడంలో అగ్రగామి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. పాఠశాల స్థాయిలో పోటీల నిర్వహించి వివిధ స్థాయిలలో నిర్వహించబడేటువంటి పోటీలకు పంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఈక్రమంలో ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురులో ఎస్జీఫ్ నిర్వహించినటువంటి అండర్ 17 బాలుర ఆర్చరీ పోటీ లలో పాఠశాలకు చెందినటువంటి కూన మాణికేశ్వర్ అత్యుత్తమ ప్రతిభతో చక్కటి ప్రదర్శనతో ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం హర్షించదగ్గ విషయమని జాతీయస్థాయిలోను విజయ దుంకా మ్రోగించి కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి ఖ్యాతితేవాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం...

**ఉదయం నుండే బారులు తీరిన భక్తులు..**

**అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం...**



**జమ్మికుంట,నవంబర్5(నినాదం) :** పరమశివుడికి అత్యంత ప్రీతి కరమైన మాసం కార్తీక మాసం ఈ సందర్భంగా జమ్మికుంటలోని అతి పురాతనమైన శివాలయంలో భక్తు లు ఉదయం నుండే బారులు తీరా రు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ పరమేశ్వరుడి దర్శనానికి ఉద యం నుండి భక్తులు పోటెత్తారు. తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టు కింద ప్రత్యేక పూజలు నిర్వహించి వత్తులు కాల్చుకున్నారు. శివుడికి ఇష్టమైనటువంటి కార్తీకమాసంలో పౌర్ణమి సంద ర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆ శివుడిని దర్శించుకుని వత్తులను కాల్చు కోవడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఒక్కరు 360 వత్తులను లెక్కపెట్టి ఉసిరి చెట్టు కింద తులసి చెట్టు దగ్గర ఆలయ ప్రాంగణంలో స్వామివారికి మొక్కుకొని అక్కడ వెలిగించడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల సంవత్సరంలో ప్రతిరోజు ఆ శివుడికి పూజ చేసినట్లు అవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉదయం నుండి ఆలయానికి భక్తులురావడంతో పూజారి మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అర్చనలు అభిషేకాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రతిరోజు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అందిస్తున్న మహా అన్నదానంలో భాగంగా భక్తుల సహకారంతో కార్తీక పౌర్ణమి రోజు కూడా సుమారు 200 మంది పైగా భక్తులకు మహా అన్నదానాన్ని నిర్వహించారు.

## గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి

**ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి**



**కరీంనగర్, నవంబర్ 5 (నినాదం):** సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారనీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి, ప్రత్యేకప్రార్థనలు చేశారు. కార్యక్ర మంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ, సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్‌ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా, భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా ఆయనను చూస్తా రని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యు లు రాజశేఖర్ జి, సుధాకర్ జి, బాలరాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం



**వేములవాడ, నవంబర్ 05(నినాదం) :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యాన్న దాన ట్రస్ట్‌కు భక్తులు లక్ష విరాళం అందజే శారు. హైదరా బాద్‌కు చెందిన తెలంగా ణ నాన్ గెజిటెడ్ ఆఫీ సర్స్ అసోసియేషన్ (టిఎన్జిఓ) కోశాధికారి ముత్యాల సత్యనారాయణగౌడ్ మాలతి దంపతులు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్‌కి ఇట్టి విరాళాన్ని అందజే శారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో కార్తీకపౌర్ణమి వేడుకలు

**హుస్నాబాద్ నవంబర్ 5 నినాదం:** హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞం తో పూర్తి అయినది ఈ యజ్ఞం లో ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు , పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు చే జరుపడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ వారి సతీమణి ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమలత ఆచార్యులు మాతాజీలు, పోషకులు హితైషులు మాతలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# రవాణాశాఖలో ఆర్టీఏ మెంబర్లకు శిక్షణ

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, నవంబర్ 5(నినాదం):** తెలంగాణ రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఖైరతాబాద్ లోని హోటల్ మెర్క్యూరీ లో తెలంగాణ రాష్ట్ర ఆర్టీఏ మెంబెర్స్, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్స్ కు రోడ్డు బద్రత పై తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించాల్సిన అంశాలపై యూనిసెఫ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ తో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ కరీంనగర్ జిల్లా మెంబర్ పడాల రాహుల్ రోజు,రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కింది స్థాయిలో రవాణాశాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకునేలా ఆర్టీఏ మెంబెర్స్‌కి అవగాహన శిక్షణ కార్యక్రమం.వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేల ఆర్టీఏ మెంబెర్స్‌కి శిక్షణ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల నుండి రాజధాని వరకు స్కూల్ ,కాలేజీ ,ఇతర విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి..చనిపోయే కేసుల్లో రోడ్డు ప్రమాదాల వల్లే అధికంగా ఉన్నాయి -ఆర్టీఏ మెంబెర్స్ కి యూనిసెఫ్ శిక్షణ కార్యక్రమంలో వెల్లడించిన మంత్రి,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు ప్రమాదాల్లో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పై అవేర్నెస్ కల్పించాలి అని సూచించిన మంత్రి పొన్నం.ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండడం మరణాల సంఖ్య కూడా రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా జరుగుతుండడంతో రవాణా శాఖ అప్రమత్తమైంది.. రవాణా శాఖ చేస్తున్న కార్యక్రమాలు రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ గ్రామీణ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేలా యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ కి హోటల్ మెర్క్యూరీ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కర్నూలు బస్సు ప్రమాదం ,చేవెళ్ల బస్సు ప్రమాదాలు జరిగిన తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి స్కూల్ లు కాలేజీలు ,విద్యా సంస్థల్లో రోడ్డు నిబంధనల పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలి. కరపత్రాలు పంపిణీ చేయాలి. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలి. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని మరణాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారం 10,19 సంవత్సరాల్లో మరణిస్తున్న వారు ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కారణమని తెలిపారు .రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యూనిసెఫ్ మూడు దేశాల్లో అవగాహన కల్పించడానికి ఎంపిక చేయగా మన దేశం నుండి అహ్మదాబాద్ , ముంబై , హైదరాబాద్ పట్టణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ స్కూల్ , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి హాజరైన ఆర్టీఏ మెంబెర్లు హాజరైనారు.

## అపర భద్రాద్రిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..

**కార్తీక పౌర్ణమి వేల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి...**

**ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు..**



**జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం):** కార్తీక పౌర్ణమి సందర్భంగా అపరభద్రద్రిగా పేరుపొందిన ఇల్లంత కుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ,శివునికి విష్ణువు కు ప్రీతికరమైన రోజు కార్తీక పౌర్ణమి అని అందుకే పౌర్ణమి రోజున కార్తీక దీపాలను భక్తులు ఆలయాల్లో వెలిగిస్తారని అలా వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని అది ప్రజల విశ్వాసమని ఆయన పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే కార్తీక పౌర్ణమి ప్రత్యేకత అని ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటిలోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగు నింపాలని ఆనంద కాంతులు ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేసిన తదనంతరం దేవస్థానంలో వచ్చినటువంటి భక్తులకు, ప్రజలకు పులిహోర,లడ్డును ప్రసాదంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఈవో సుధాకర్ ధర్మకర్త రామ్ రెడ్డి ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణ సాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి





**వెల్గటూర్,నవంబర్5(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలంలో కార్తీక పౌర్ణమి సందడి నెల కొంది. శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలన్నీ జనసంద్రంతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారు జామునుంచే గోదావరినది తీరాల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటలింగాల కోటేశ్వర స్వామి ఆలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిక్కిరిసి పోయింది. సుదూర ప్రాంతాల నుండి వేలసంఖ్యలో భక్తులు తరలివచ్చి కోటేశ్వర స్వామికి ప్రత్యేకపూజలు,అభిషేకాలు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు సతీసమేతంగా బుధవారం ఉదయం కోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. వేకువ జామునే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి,ఆలయ సన్నిధిలో కార్తీక దీపాలతో మహిళలు మొక్కులు మొక్కుకున్నారు. కోటలింగాల పుష్కర ఘాట్లన్నీ భక్తులతో కిక్కిరిసి పోయి మరోసారి పుష్కర శోభను తలపించాయి. ఆలయ ఈవో కాంతారెడ్డి,చైర్మన్ రమేష్,సభ్యులు వెంకటేష్, తదితరులు భక్తుల కోసం ఏర్పాట్లను చేశారు. కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లుగా సేవలు అందించారు. మండలంలో ఇంటింటా వాడ వాడలా కార్తీక శోభ సంతరించుకుంది. పలు ఆలయాల్లో భక్తులకు నిర్వాహకులు, ఔత్సాహికులు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా,ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్సై ఉమా సాగర్ తన సిబ్బందితో కలిసి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## వైభవంగా శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి వ్రతం



**కరీంనగర్, నవంబర్ 5(నినాదం):** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. సత్యనారాయణ స్వామి వ్రతాలకు, శ్రీ మహాశక్తి దేవాలయం ఒక తెలంగాణ అన్నవరంగా మారింది. దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీ రమా సత్య నారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులుఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది. ఈ మాసంలో ప్రతిఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్యనారాయణస్వామి వ్రతం. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల, సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా భార్యాభర్తలు ఆనందంగా ఉండేందుకు ఈ సత్యనారా యణస్వామివారు కాపాడుతారని హిందువుల విశ్వాసం. ప్రజల పాపాలను, బాధలను, కష్టాలను తీర్చే వ్రతం ఈసత్యదేవుని వ్రతమని సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునికి చెప్పినట్లు పురాణాలు మనకు చెబుతున్నాయి. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బుధవారం రోజున చేపట్టిన శ్రీరమాసత్యనారాయణస్వామి వ్రత మహోత్సవంలోచి అశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీర్వదించారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు తులసి చెట్టు వద్ద వివిధ దేవతా వృక్షాల వద్ద కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన ప్రధాన అంశం. ఎవరైతే ఆలయాల్లో లేదా పవిత్ర స్థలాల్లో దీపాలను దానం చేస్తారో వారికి కోటి జన్మల పుణ్యం లభిస్తుందని, ఈ దీపం మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తద్వారా మోక్ష ప్రాప్తికి దారి చూపుతుందని హిందువుల విశ్వాసం. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు దేవాలయంలో దీప దానాలను అందించారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలి: బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**



**జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం):** అకాల వర్షంతో రైతులకు అపారనష్టం జరిగిందని గతవారం తుఫాన్ వల్ల వరి, పత్తి పంటలు దెబ్బ తిన్నాయని అట్టి విషయం మరిచి పోక ముందే మంగళవారం కురిసిన వర్షాలకు జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట కేశవాపూర్, గ్రామాలలో వరి పంటలు పూర్తిగా నీట మునిగాయని బిజెపి పట్టణ శాఖఆధ్వర్యంలో పరిశీలించినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు తెలిపారు. కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్‌తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లా డుతూ, నీటిలో మునిగిన వరి పంట మొత్తం ఎర్రబడి రంగు మారిందని, నీటిలో మునిగిన వడ్లు మొలకెత్తి రైతులు నష్టపోతున్నా, ప్రభుత్వాధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం లేదని అన్నారు, వెంటనే నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ప్రభుత్వం ద్వారా రైతులకు ఎకరాకు ముప్పై (30,000) వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కైలాసకోటి గణేష్,బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ముకుంద సుధాకర్, అప్పాల రవిందర్, మాదరి శంకర్, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభా



మణుగూరు నవంబర్ 5 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కార్తీక పౌర్ణమి శోభ శివాలయాల్లో మెరిముట్లు గెలిపించే కాంతుల మధ్య భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గురువారం మండల పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతాలైన చిన్న రావి గూడెం కొండాయిగూడెం తదితర ప్రాంతాల్లో కార్తీక శోభ మెరిమెట్లు గొలిపింది. తెల్లవారు జామునే భక్తులు పుణ్యస్థానాలు ఆచరించేందుకు గోదావరి పుష్కర్ ఘాటు వద్ద బారులు తీరారు. గోదావరి నది ప్రవాహము ప్రమాదకరంగా ఉండటంతో పోలీసుల వలయంలో భక్తులు గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించారు. కొండాయి గూడెం ప్రాంతంలో పుష్కర్ ఘాటు వద్ద భక్తులు గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించి చెంతనే ఉన్న శివాలయంలో హరహర మహాదేవ శంభో శంకర అంటూ పరమేశ్వరుని నామస్మరణంతో శివాలయం లోభక్తులతో కిక్కిరిచిపోయింది. కార్తీకదీపం ప్రక్రియను పవిత్రంగా నిర్వహించేందుకు 365 ఒత్తులతో దీపారాధన చేసి పరమేశ్వరుడిని కొలిచి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అలాగే అరటిదొప్పల్లోకార్తీక దీపాలు వెలిగించి ఆ దీపాలను పున్నమి వెలుగుల్లో నదిలో వదిలే సన్నివేశాన్ని ప్రత్యక్షంగా చూసి భక్తులు తరించిపోయారు. భక్తులు రుద్రాభిషేకాలు రుద్ర పూజలు బిల్వ దళ పూజలు లక్ష పది పూజ అమ్మవారికి లక్ష కుంకు మార్చిన ప్రత్యేక పూజలు వ్రతాలతో ప్రముఖ ఆలయాలన్నీ కిటకిటలాడిపోయాయి. కార్తీక మాసంలో అతి పవిత్రమైనది పౌర్ణమి రోజు ఏకాదశి ద్వాదశి సోమవారాలు మరింత పవి త్రంగా భావిస్తారు. శివ భక్తులు ఈరోజు పూజ లు ఆచరించే ఉపవాసాలు ఇంకా పవిత్రమై నదిగా విశ్వసిస్తారు. ఇక పౌర్ణమిన అత్యంత విశిష్టమైనదిగా పూజలు నోములు ఆచరించి ఉదయాన్నే నదులలో కాలువలలో బావులవద్ద చన్నీటి స్నానం చేసి తులసి కోట నీతి దీపాలు వెలిగిస్తారు. భక్తులు బోలాశంకరుని మహావిష్ణు వుని భక్తిశ్రద్ధలతో పూజించారని చాలామంది ఇక్కడ భక్తులు నమ్మిక. అందుకే గోదావరి పరివాహక ప్రాంతాలైన కొండాయి గూడెం చిన్న రావి గూడెం ప్రాంతాలను అతి పవిత్రంగా స్థానిక భక్తులు నమ్ముతారు. ముందస్తు చర్యలో భాగంగా ఘజ ఈతగాళ్లను జాలర్లు బోట్లను పుష్కర్ ఘాటు వద్ద రక్షణగా ఏర్పాటు చేశారు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

**వెండి, బంగారం, నగదు స్వాధీనం..**

**కేసును చేదించిన జమ్మికుంట పోలీసులు**

**అభినందించి రివార్డు అందించిన ఎసిపి మాధవి**





**జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం) :** జమ్మికుంట ఇల్లంతకుంట మండలాలలో వరుస దొంగతనాలకు పాల్పడ్డ సోమ సారయ్య అనే అనుమానితుడిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసీబీ మాట్లాడుతూ, అక్టోబర్ 29న జమ్మికుంట పట్టణంలోని ఎస్ఎల్ఎస్ జ్యూవెలరీ షాపు తోపాటు డిస్కౌంట్ మొబైల్‌షాప్‌లో అర్ధరాత్రి దొంగతనం జరిగినట్లు షాప్ యజమానులు ఫిర్యాదు చేశారు. దాని పై విచారణ చేపట్టిన పోలీసులు క్లూస్ టీం అందించిన ఆధారాలతో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ నేతృత్వంలో ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టి దొంగను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సందర్భంలో టీజీ25టి0229 అనే ఆటోలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని తనిఖీ చేయగా సోమ సారయ్య అనే అతని వద్ద ఒక గడ్డపారతో సహా అతను దొంగిలించిన వెండి సామాన్లు నగదు లభ్యమైనట్లు వారు తెలిపారు. పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టగా పోలీసులకు విస్తు పోయే నిజాలు బయట పడ్డాయని ఎసిపి తెలిపారు.

**భార్యను చంపిన కేసులో జైలుకు..**

సోమ సారయ్య 2010 సంవత్సరంలో తన భార్య సత్యమ్మ ను హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లాడని అప్పుడు 15 సంవత్సరాలు జైలు శిక్ష కోర్టు విధించగా సత్ప్రవర్తన కారణంగా జైలు నుండి బయటకు వచ్చి దొంగతనాలకు పాల్పడుతూ అనుమానం రాకుండా తిరుగుతున్నాడని పోలీసులు తెలిపారు. మొట్ట మొదటిసారిగా 2025 ధర్మారంలో దొంగతనం చేశాడని రెండవ నేరం జమ్మికుంటలోని కళ్యాణి జువెలర్స్‌లో దొంగతనం చేశాడని 3వ నేరం కొండూరు కాంప్లెక్స్‌లో గల ఒక కిరాణా షాపులో దొంగతనం చేసి 20 నగదును దొంగిలించాడని నాలుగో నేరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ రాచపల్లి లో చేశాడని 5వ నేరం గత నెల 29న జమ్మికుంట పట్టణంలో చేసి పోలీసులకు చిక్కాడని ఏసిపి తెలిపారు.

**హత్య కేసులో జైలుకు వెళ్లి దొంగగా మారాడు**

భార్యను చంపిన కేసులో జైలుకు వెళ్లిన సారయ్య కు 15 సంవత్సరాలు శిక్ష పడగా జైలులో సంపాదించిన డబ్బుతో బయటకు వచ్చి ఒక ఆటో కొనుక్కొని దానిలోనే తిరుగుతూ దానిలోనే ఉంటూ దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఇతని పట్టుకోవడంలో కృషిచేసిన జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ రాజు కానిస్టేబుల్స్ రాజు రవి లకు ఏసిపి మాధవి నగదు రివార్డు ను అందించి అభినందించారు.

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించం**

చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా కఠినంగా శిక్షిస్తామని అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఇలాంటి వారిపై పిడియాక్ట్‌తోపాటు రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఏసిపి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో సుడా చైర్మన్



**కరీంనగర్, నవంబర్ 5(నినాదం):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 97 వ డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.సుడా చైర్మన్‌తో కలిసి ప్రచారంలో సిటీ కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్,కీర్తి కుమార్, ఉప్పరి అజయ్,బాలకృష్ణ తదితరులు పాల్గొంటున్నారు.

**విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు**

## గుండెపోటుతో మృతి

**నివాళులు అర్పించిన కాంగ్రెస్ పొనగంటి మల్లయ్య...**



జమ్మికుంట, అక్టోబర్ 5 (నినాదం) జమ్మికుంటకి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మద్దూరి రాజనర్సు మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జమ్మికుంటకి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎంతోమంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన క్రీడలను అందించే వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజనర్సు మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని మేడికోవర్ ఆస్పత్రిలో గుండెపోటుతో మృతి చెందినట్లు అతని సన్నిహితులు కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య మృతుడి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహంవద్ద ఘననివాళులు అర్పించారు. మల్లయ్య మాట్లాడుతూ,ఎంతో మంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన క్రీడాశిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతిచెందడం బాధాకరంగా ఉందని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు అతని సన్నిహితులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి మల్లేశం బదిలీ..

**ఎనుమాముల మార్కెట్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు..**



జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం) జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ వన్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆర్ మల్లేశం బదిలీపై వరంగల్ ఎనుమాముల మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. జమ్మికుంట ఉన్నత శ్రేణి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ రైతులకు వ్యాపారులకు వారధిలా పనిచేసిన మల్లేషమును ప్రభుత్వం వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఇన్చార్జి కార్యదర్శిగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శికి అనారోగ్యంతో ఉండడంతో ఆయన స్థానంలో మల్లేశంను పంపిస్తున్నారు. జమ్మికుంట మార్కెట్ కార్యదర్శిగా ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఏ.రాజాకు అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రోడ్డు పక్కనే చెత్త.. దుర్గంధంతో ప్రజల అవస్థలు

## బోర్డులో మాత్రమే హెచ్చరికలు..?

### రహదారి వెంట చెత్త డంపు చేస్తున్నా పట్టించుకోని అధికారులు





**కోదాడ (నినాదం):** కోదాడ పురపాలక సంఘం వారి హెచ్చరిక... ప్రజలారా కోదాడ పెద్ద చెరువును ఆహ్లాదకరమైన విహార స్థలంగా రూపొందించాము. ఈ ప్రాంతంలో మద్యపానం, జూదం ,శవాలను ,పూడ్చటం వంటివి నిషేధం.. ఉల్లంఘించిన వారికి జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు ఏర్పాటు చేశారు... కోదాడ మున్సిపాలిటీ అధికారులు... కానీ హెచ్చరికలు బోర్డుకు మాత్రమే పరిమితమయ్యాయి.... అమలకు మాత్రం నోచుకోవటం లేదు... కోదాడ పెద్ద చెరువుకు వెళ్లే రహదారి కంపు కొడుతుంది. దుర్గంధం వెదజల్లుతుంది... చెరువు కట్టకు వెళ్లాలంటే అర కిలోమీటర్ ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే.... కోదాడ నుండి అనంతగిరి వెళ్లే రహదారి మార్గమధ్యంలో పట్టణంలోని చికెన్ షాప్ తో పాటు వివిధ పండ్ల రసాలు తయారు చేసేవారు, మరి కొంతమంది కిరాణా షాప్ నిర్వాహకులు వ్యర్థాలను రహదారి వెంట డంప్ చేస్తున్నారు. దీంతో వాహనదారులు, ఉదయం సమయంలో చెరువు కట్టపైకి వాకింగ్కు వెళ్లేవారు, ఆహ్లాదం కొరకు సాయంత్రం సమయంలో చెరువు దగ్గరకు వచ్చే ప్రజలు ఆ కంపును భరించలేక రాలేకపోతున్నారు...ఎవరైనా ఆ రహదారి వెంట వెళ్ళాల్సి వస్తే ముక్కు మూసుకోవాల్సిందే. పట్టణంలోని సగం చెత్తంతా అక్కడే ఉంటుంది.
ఈ చెత్త వల్ల రోగాల బారిన పడతామని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి చెత్తను వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెరువు పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 5 ( నినాదం) :** బుధవారం కార్తీక పౌర్ణమి ప్రభుత్వ సెలవు దినం కాగా తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నోటీసులు అందించకుండా తక్షణమే కళాశాల గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు . అనంతరం కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ ,బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల, శ్రీకాంత్ ,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎర్ర అఖిల్ ఇతరులు పాల్గొన్నారు.

## నోడల్ కళాశాలగా ఎస్వి డిగ్రీ కళాశాల ఎంపిక



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 5 (నినాదం):** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి యూత్ పార్లమెంటును నిర్వహించే అవకాశం మరో మారు లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమని తెలిపారు.
యువతలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో నిర్వహించే పోటీలకు విద్యార్థులు నవంబర్ 10 లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరముల నుండి 25 సంవత్సరాలు కలిగి ఉన్న ప్రతి యువత మూడు నిమిషాల ప్రసంగం ఇవ్వాలని సూచించారు. తెలుగు, హిందీ ఇంగ్లీష్ భాషలలో మాట్లాడవచ్చుని రాష్ట్రస్థాయికి పది మంది విద్యార్థులను ఎంపిక చేస్తామని అన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 5 (నినాదం):** నల్గొండ పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పోటెత్తిన భక్తులు ఆలయంలో 365 ఒత్తులతో దీపారాధన వెలిగించి ఆలయం కోనేటిలో దీపోత్సవం వదిలి దర్శించుకున్న భక్తులు సందడిగా వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్న నల్గొండ ఉమ్మడి జిల్లా భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి రెండవ దశకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలి

### ఈనెల 19న ఇందిరా పార్క్ వద్ద ఏఐకేఎఫ్ ధర్నా



**నర్సంపేట, నవంబర్ 5 ( నినాదం) :** ఎస్ ఆర్ ఎస్ పీ రెండవ దశ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ ఉపాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి హెచ్చరించారు. ఏఐకేఎఫ్, ఏ ఐ ఏ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లా బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని, ట్యాంక్ బండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా ప్రచార కరపత్రాలను హైదరాబాదులోని ఓంకార్ భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల చేతిలో బంది అయిన తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి భూమి భుక్తి కై సాయుధ పోరాటానికి నాంది పలికి నాయకత్వం వహించిన పోరాటయోధుల చరిత్రను స్ఫూర్తి కలిగే విధంగా చరిత్ర పుటల్లో లిఖించి వారి ఆదర్శాలను త్యాగాలను పోరాట గాధలను గుర్తించుకునే విధంగా చేయాల్సిన పాలకులు చరిత్రను వక్రీకరించే చర్యలకు పూనుకోవడం దారుణం అన్నారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆది నుంచి అంతం వరకు ముందుండి నడిపించిన గొప్ప యోధుడు అని అన్నారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు సాగు త్రాగు నీటి కోసం ఎస్సారెస్పీ జలాల సాధన కోసం ఎంతో పరితపించి అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి సాధించాడని అలాంటి వీరుల త్యాగాలు ఆదర్శాలు నేటి సమాజానికి ఎంతో అవసరమైనప్పటికీ ప్రభుత్వాలు గుర్తించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు యోధులకు చరిత్రలో ప్రత్యేక గుర్తింపు కలిగించే విధంగా భవిష్యత్తు తరాలకు చరిత్రను అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా కామ్రేడ్ బి ఎన్ రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశకు నామకరణం చేయాలన్నారు. సూర్యాపేట జిల్లాకు బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు వామపక్ష ప్రజాసంఘాల రాష్ట్ర నేతలను ఆహ్వానిస్తున్నట్లు ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి అల్లుడు మల్లు కపోతం రెడ్డి ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు వస్కుల సైదమ్మ పోతుకంటి కాశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి మహోత్సవం



**మిర్యాలగూడ నవంబర్5(నినాదం) :** కార్తికపౌర్ణమి రోజునే గౌడ వంశ మూలపురుషుడు, గౌడ పితామహుడు శ్రీశ్రీశ్రీ బోధిసత్వ కౌండిన్య మహర్షి జయంతి మహొాత్సవని. బుధవారంమిర్యాలగూడ డివిజన్ గౌడ సంక్షేమ సంఘం శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ బోధిసత్వ కౌండిన్య మహర్షి సర్వోన్నత పావన చరితుడైన బుద్ద భగవానుని తోటి సహచరునిగారెండవ బుద్ధునిగా బుద్ధుని ప్రథమ శిష్యుడిగాతొలి ధర్మ ప్రచారం సారానాద్ లో అన్నారు. బ్రహ చెమట నుండి పార్వతి మాత కొలనులో నుండి ఉద్భవించి.. శివుని వరప్రసాదం వల్ల సర్వ విద్యలు నేర్చి.. గౌరి వనంలోని తాటి ఈత ఖర్జూరం కొబ్బరి ఇప్ప చెట్ల నుండి సురాపానాన్ని తయారవుతాయని అన్నారు. ఈ జయంతి వేడుకలోపెద్ది శ్రీనివాస్ గౌడ్, జేరిపోతుల రాములుగౌడ్, చౌగాని వెంకన్నగౌడ్, సురకారపు ఉదయ్ భాస్కర్ గౌడ్, గుణగంటి శ్రీనివాస్ గౌడ్, పెద్ది సైదులుగౌడ్, బోడ పాండుగౌడ్ ,బొమ్మగాని హరనాథ్ గౌడ్, అయితగాని ఏడుకొండలు, ఐల వెంకన్న గౌడ్ పెద్దలు పాల్గొన్నారు.

## భవిష్యత్ బాగుండాలంటే..

### యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలి



**నూతనకల్ నవంబర్ 5 (నినాదం):** ప్రతిఒక్కరూ మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని రాచకొండ ప్రభాకర్ బుధవారం మండల కేంద్రంలో జన చైతన్య పరుస్తూ యువత,ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ గంజాయి,మదక ద్రవ్యాలతో యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటుందని,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని విజయం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లయ్య,శీను, మల్సుర్,రైతు రాజాబహుదూర్ రెడ్డి,యువత తదితరులు పాల్గొన్నారు.

# కుక్కను తప్పించబోయి కారు బోల్తా..

### మహిళ మృతి

### ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు





**కోదాడ, నినాదం:** కుక్క అడ్డురావడంతో తప్పించబోయి కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో మహిళ మృతి చెందగా, ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైనాయి. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం మామిళ్లగూడెం దగ్గర జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అనెపర్తి రాణి(38), భర్త అనెపర్తి సాయి, పిల్లలు జహ్నవి, లోకేశ్ హైదరాబాద్ నుంచి సొంత ఊరికి బయలు దేరారు. ఈ క్రమంలో మామిళ్ల గూడెం వద్దకు రాగానే కుక్క అడ్డు రావడంతో ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి కారు బోల్తా కొట్టి పక్కకు పడిపోయింది. తీవ్రంగా గాయపడిన రాణిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. తీవ్రంగా గాయపడిన జహ్నవి, లోకేశ్ లను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భర్త సాయిరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

# పత్తి రైతులు దళారుల చేతులో మోసపోవద్దు

### సీసీఐ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 05(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బుర్హాన్ పురం గ్రామ పరిధిలోని శ్రీ పద్మావతి కాటన్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.రైతుల తమ పంటను విక్రయించుకునేందుకు సీసీఐ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు.రైతులు దళారులను నమ్మి వారి చేతుల మోసపోవద్దన్నారు. గతంలో తాత్కాలిక రిజిస్ట్రేషన్లు జారీ, సీసీఐ కేంద్రాల వద్ద తప్పుడు తూకాల వంటివి బయటపడటంతో ఈసారి అలాంటివి జరగకుండా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు చర్యలు తీసుకున్నాయి.సిసిఐ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ 'యాప్ ను ప్రారంభించింది. దీనిలో రైతుల తమ పంట విస్తీర్ణం సాగైన పత్తి వివరాలు ఆధార్,బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేస్తే స్లాట్ బుకింగ్ కింద రైతుల పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల్సిన తేదీలను వెల్లడిస్తుంది.పత్తిలో తేమశాతం, నాణ్యత లోపం,తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవన్నారు.8 నుండి 12 శాతం పత్తి తేమ ఉండే విధంగా చూసుకోవాలని క్వింటాకు 8110/- రూపాయలు రైతులు పొందవచ్చు అన్నారు.సీసీఐ అధికారి సింహాద్రి నాయుడు, కేసముద్రం మార్కెట్ సెక్రటరీ అమరలింగేశ్వరరావు,డోర్నకల్ ఎమ్మెల్యే సతీమణి ప్రమీల,పత్తి మిల్లు యజమాని సుధాకర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అఫ్జల్, నల్లు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచి రాంలాల్ నాయక్,నరసింహారెడ్డి,కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు బానోతు నరేష్,గంధసిరి వేణు,లింగన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రవేట్ పత్తి వ్యాపారుల దోపిడీని అరికట్టాలి..**
కొందరు ప్రైవేట్ పత్తి వ్యాపారులు రైతులను నిలువున దోచుకుంటున్నారు.తేమశాతం అధికంగా ఉందని తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేసి,ప్రతి క్వింటాకు రెండు నుండి మూడు కిలోల పత్తిని తరుగుగా తీసుకుంటున్నారు. రైతులకు పత్తి కొనుగోలు చేసినట్టుగా ఏలాంటి రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.క్యాష్ కటింగ్ పేరుతో రైతులను నిండా ముంచుతున్న అధికారులు ఆ వైపున కన్నెత్తి కూడా చూడడం లేదు.

# భక్తులతో కళకళలాడిన కాళేశ్వరం





### గోదావరిలో కార్తీకస్నానాలు

### ఆలయంలో పూజలు

**మహాదేవపూర్ నవంబర్ 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర క్షేత్రం భక్తులతో కళకళలాడింది. బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుండే భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నదీమ్మ తల్లికి భక్తులు దీపాలు వెలిగించి నదిలో వదిలారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకాలు, శుభానంద దేవి ఆలయంలో అర్చనలు చేశారు. ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కింద ధాత్రి నారాయణ స్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక వత్తులను వెలిగించి వారి వారి భక్తిని చాటుకున్నారు. ఆలయ పూజారులకు వస్త్ర దానం, దీప దానాల లాంటి ఇచ్చి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం, పలువురు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఫలదానాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు



**చింతపల్లి, నవంబర్ 5(నినాదం):** మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాలతో పాటు వైష్ణవాలయాలు, సాయిబాబా ఆలయాలు, భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేకంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఇంటి ఆవరణలో ఉన్న తులసి కోట వద్ద కార్తీక దీపాలు వెలిగించి, అనంతరం ఆలయాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా ఆలయాల కమిటీ చైర్మన్ లు కొమిరిశెట్టి వెంకటయ్య, మంచి కంటి ధనంజయ, శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ వ్యవస్థాపకులు కావేటి యాదమ్మ పకీర, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 5(నినాదం):** పానగల్ మండలం మందాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పుచ్చల పరమేశ్వర్ రెడ్డి కుమారుడు మధుకుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎదిగిన కుమారుడిని కోల్పోవడం దురదృష్టకరం అని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


## ఘనంగా కార్తీకపౌర్ణమి సంబరాలు



**నల్లబెల్లి, నవంబర్ 5(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ఉసిరి దీపాల అలంకరణ ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన పూజారి పెందోట మురళీమోహన్ చారి రాంప్రసాద్ పూజారి ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6:30 గంటల నుండి ఆకాశదీప దర్శనం కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు సూచించారు. కార్యక్రమ నిర్వహణను రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ధర్మకర్తలు తాటిపెల్లి రవీందర్ , (ధర్మకర్త) గందె శ్రీనివాస్ గుప్తా (ఆలయ కమిటీ అధ్యక్షులు). పురాం బద్రీనాథ్, మార్తా మార్కండేయ, పాండవుల రాంబాబు., మిట్టగడుపుల సాంబయ్య, ముత్యాల కుమారస్వామి, ఉడత వీరన్న, ఇతర కమిటీ సభ్యులు సక్రమ ఏర్పాట్లతో పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేకపూజలు చేశారు. పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఆకాశదీప దర్శనం ఘనంగా కొనసాగింది.


## కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ

### 30వ రోజు 500 మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ



**కోదాడ(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 30వ రోజు బుధవారం 500 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు నిర్మల దంపతులు, అద్వేతసాయి సాధు బ్రహ్మానందం లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామీ, సాధు బ్రహ్మానందం, విశ్వనాధ చారీ, మునింద్ర చారీ,నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు



**మల్హార్, నవంబర్ 05 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన వీరమనేని సంపత్ రావు నేషనల్ హుమన్ రైట్స్ (ఎన్. హెచ్ ఆర్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు ఎన్. హెచ్ ఆర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కెఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా బాధ్యతలు కట్టబెట్టిన జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం, మానవ హక్కులను రక్షించేందుకు, ప్రజలకు మానవ హక్కుల పై అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

**ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**మంథని ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న**



**మంథని నవంబర్ 5 (నినాదం) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని మంథని ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగి%శీ%దని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని తెలి పారు. వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు సన్న వడ్లు క్వింటాల్ కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్శవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హమ్ పథకం ద్వారా 135 కి.మీ రోడ్ల నిర్మాణం

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి, (ముధోల్) నవంబర్5 (నినాదం) :** ముధోల్ నియోజకవర్గం లో హమ్ పథకం కింద 25 రోడ్ల నిర్మాణానికి మొదటి దశలో నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజ ేశారు. బుధ వారం హైదరాబాద్ నుండి అయన ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ప్రారంభించి, పనులు చేపడుతుందన్నారు. దార్ కుభీర్ టూ బ్రహ్మేశ్వర్ ( 7.30 కి. మీ.) రంజని తాండ వయా జామ్ గాంవ్ అండ్ రంజని (6.70 కి. మీ. )నేషనల్ హైవే నుండి భోసి (2.05 కి. మీ.) హంగిర్గా నుండి దహెగాం( 4.70 కి. మీ.)మొగిలి టూ జాల వయ మాసల్గా కళ్యాణ్ (7.40 కి. మీ.)జె ఎస్. రోడ్ టూ హిప్పెల్లి తండా (4.50కి. మీ) జె. ఎస్. రోడ్ టూ ఝరి వయ వడరి (7.47 కి. మీ.)ముధోల్ టూ ఎల్వత్(2.10కి. మీ)గన్నోరా టూ సురేల్లి వయా కీర్డుల్, ఓని. కౌట, సాలాపూర్ (11.00కి. మీ)జడ్. పి. రోడ్ టూ ఎడ్ బిడ్ వయా కారేగాం (4.50కి. మీ.) ముధోల్ టూ ధర్మబాద్ అప్ టూ ఎల్వత్ (7.60 కి. మీ.) మీర్జాపూర్ టూ సిద్దూర్ ( 2.10.కి. మీ.) తిమ్మాపూర్ టూ ఓలా(2.70.కి. మీ. )ఓలా టూ అంబుగామ్, మదన్ పూర్, పంగర్ పహాడ్( 9.50 కి. మీ)ఎస్. ఆర్. ఎస్. పి. రోడ్ లోకేశ్వరం వయా మన్మథ్ (6.45కి. మీ.)పోట్పెల్లి బి. టూ లోకేశ్వరం (10కి. మీ.)మన్మధ్ జడ్. పి రోడ్ టూ నగర్ ( 3.94 కి. మీ.) వటో లి రాయపూర్ కాండ్లి టూ అర్లి ( 5.91కి. మీ) సేవాలాల్ తండా టూ హావర్గ (8.60 కి. మీ.)తరోడా టూ రాయపూర్ కాండ్లి వయా ఎడ్ బిడ్.తండా ( 5.30 కి. మీ.)బామ్ని వయా తురాటి (3.70కి. మీ.)అర్లి కె టూ వయా దొంగర్గావ్ టూ ఓల్డ్ దొంగర్గాం (4.80 కి. మీ.) నందన్ టూ తురాటి (2.29 కి. మీ.) రోడ్లను నిర్మించనున్నామని తెలిపారు. ఆదే విధంగా ఆర్ అండ్ బి పరిధిలో పెద్ద మొత్తంలో రోడ్లను నిర్మించనున్నట్లు చెప్పారు. 300 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలప్రణాళికలు రూపొందించమన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సోమాభీమ్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, (మామడ) నవంబర్5(నినాదం) :** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సోమా భీం రెడ్డి అన్నారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ. 2,389, సాధారణ రకానికి రూ2.369 మద్దతు ధర ఇస్తుందన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయచి గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు. ఇందులో వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఏనుగు లింగారెడ్డి,భుజంగ శ్రీనివాస్ రెడ్డి ,లింగన్న,కాలగిరీ గంగారెడ్డి,పడాల శ్రీనివాస్,రెడ్డి నర్సరెడ్డి,రైతులు పాల్గొన్నారు.



# మంథనిలో కార్తీక పౌర్ణమి సందడి

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు**

**శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు**



**మంథని టౌన్ నవంబర్ 5 (నినాదం):** మంథనిలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జాము నుండే భక్తులు భారీగా తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి పూజలు అభిషేకాలు నిర్వహించారు. పౌర్ణమి రోజున పవిత్ర నదిలో స్నానం చేసి శివార్చన చేయడం వలన పాపాలు తొలగి పుణ్యం దక్కుతుందనే విశ్వాసంతో భక్తులు శివనామస్మరణతో శివలింగానికి పాలు జలాభిషేకాలు చేస్తూ భక్తిని చాటుకున్నారు. ఉసిరి చెట్టు కింద మహిళలు దీపారాధన చేశారు. అలాగే పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఉదయం 6 గంటలకు లోకకళ్యాణార్థం నిర్వహించిన మన ఇంటి హారతి కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో హాజ రయ్యారు. మహిళలు తమ ఇంటి నుండి మంగళ హారతి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. ఉదయం 6 గంటల నుండి 6:30 వరకు సామూహికంగా మన ఇంటి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబా ఆలయంలో హారతి కార్యక్రమంలో పాల్గొంటే బాబా సంపూర్ణ కృపకు పాత్రులవుతారని ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున ఆలయాల్లో దీపాలు వెలిగించడం మన సంప్రదాయం అని అందుకే ఈ హారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

# వైభవంగా గోదావరి మహా హారతి

**మంథని టౌన్ నవంబర్ 05 (నినాదం):** మంథని పట్టణ సమీపంలోని గోదావరి నది మతల్లికి బుధవారం గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో మహాహారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గ్రామవికాస్ విభాగ్ సంయో జక్ జంగపెల్లి రాజేష్ మాట్లాడుతూ 14 వేల కిలోమీటర్లు ప్రవహిస్తున్న గోదావరినది తీరము పుణ్యక్షేత్రాల తీరమైన బాసరనుండి మొదలుకొని తెలంగాణాలో భద్రాచలం వరకు ప్రవహిస్తుందని హిందూ సంస్కృతి ఇట్టి దేవాలయాల కేంద్రాలుగా వేలాది సంత్సరాలు గాకొన సాగుతూ వస్తుందని,గౌతమ మహర్షి తపస్సు వలన గోదావరినది ఉద్బా వించిదని వేదల్లో వ్రాయబ డిందని సకల చరా చరా జీవరాసికి జీవనదారమైన జలసంపదను పూజనీయంగా గౌరవించడం అనాదిగా వస్తున్న ఆచారం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ మాట్లాడుతూ గోదావరి హారతి 2012వ సంవత్సరాలనుండి తెలంగాణాలోని గోదావరి తీరప్రాంతలైన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హెడ్గెవార్ జన్మస్థలం అయినా కందకుర్తి నుండి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం గోదావరి మాతకు కుంభ హారతి, నక్షహారతి, కర్పూర హారతి, దూపహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కొత్త శ్రీనివాస్ గుప్తా, గర్రెపెల్లి వెంకన్న, మేడగొని రాజమౌళి గౌడ్,బత్తుల సత్యనా రాయణ ,నాంపల్లి రమేష్, బోయిని నారాయణ, నారమల్ల కృష్ణ, రావుల సతీష్, కొమురవెల్లి హరీష్ గుప్తా, మాదాడి నరేందర్ రెడ్డి, ఈసంపల్లి వెంకన్న, సామల అశోక్ ,బొల్లంపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర రైతాంగానికి పూర్తిస్థాయి న్యాయం రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 5 (నినాదం):** మొంథా తుపాను వల్ల జరిగిన పంటనష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారం మొత్తాన్ని పెంచాలని ... తడిసిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలను తేమశాతంతో సంబంధం లేకుండా, రుంగుమారినప్పటికీ సంబంధిత సంస్థలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే లు రామారావు పటేల్ , పాల్వాయి హరీష్, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య , రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనలో తెలంగాణ రాష్ట్రం చేరేలా చర్యలు తీసుకోవడం లేదంటే రాష్ట్ర ప్రభుత్వమే పటిష్టమైన పంటలబీమా పథకాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. మన తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మొంథా తుపాను వల్ల జరిగిన పంట నష్టాన్ని రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు వెళ్లి అధికారులతో కలిసి పరిశీలించి, పరిస్థితులను సమీక్షింన. సందర్భంగా సీఎం మొంథా తుపానువల్ల జరిగిన పంట నష్టానికి పరిహారంగా ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ప్రకటించడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశ పరిచిందని ఇది కొండంత నష్టానికి గోరంత సాయం మాత్రమే అని రైతు సంఘాలంటున్నాయి. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నపుడు టీపీసీసీ అధ్యక్షుడిగా మీరు ఇలాగే ప్రకృతి వైపరీత్యాలకు జరిగిన పంట నష్టానికి పరిహారంగా ఎకరానికి రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. మరి ఇపుడు మీరే ముఖ్యమంత్రి అయ్యాక గతంలో మీరు డిమాండ్ చేసిన మేరకైనా ఎకరానికి రూ.20వేల చొప్పున పంట నష్టపరిహారం ప్రకటించకపోవడం అన్యాయం. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.20వేల పరిహారం కూడా ఏ మాత్రం సరిపోదు. వరి పంట ఎకరానికి పెట్టుబడి వ్యయం రూ.30వేల వరకు అవుతోందని రైతులంటున్నారు. అందుకే ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వడమనేది న్యాయం. అందుకే వరితోపాటు ఇతర పంటలకు కూడా ఎకరానికి నష్టపరిహారం రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో వివిధ కారణాలతో పంట నష్టపోతే తక్షణం నష్టపరిహారం అందేలా పటిష్టమైన పంటల బీమా పథకం తెస్తామని రైతులకు హామీ ఇచ్చారు. మరి మీరు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి 23నెలలవుతున్నా ఇప్పటికీ పంటలబీమా పథకాన్ని రూపొందించ కపోవడం అన్నదాతలను మోసం చేయడం కాదా. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటనష్ట పోయే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలయ్యేలా చర్యలు మేరకు తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆ తీసుకోవడంలో విఫలమైంది. పంటల బీమా విషయంలో గత బీఆర్ఎస్ సర్కార్ మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోతున్న రైతులను దగా చేస్తోంది. తక్షణమే పటిష్టమైన పంటల బీమా పథకాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాం. 'గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు కూడా సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అంతకు ముందు ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు సుమారు 55 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అపుడు వరద ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర సీఎంగా ఎకరాకు రూ.పదివేల పరిహారం ప్రకటించారు. కానీ, ఆ బాధిత రైతులకు మీరు ప్రకటించిన ఆర్థిక సహాయం ఇప్పటి వరకు అందినట్టు లేదు. ఈ ఏడాదే కాదు, గత ఏడాది కూడా ప్రకృతి వైపరీత్యాలకు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన ఇన్ పుట్ సబ్సిడీ రైతులకు అందలేదనేదే ఆరోపణలున్నాయి. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 23 నెలల్లో జరిగిన ప్రకృతి వైపరీత్యాల వల్ల వాటిల్లిన పంట నష్టమెంత, రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇన్ పుట్ సబ్సిడీ ఎంతనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రెండు లక్షల 80 వేల మంది రైతులకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ ప్రాథమిక సమాచారం. అయితే ప్రభుత్వానివి తప్పుడు అంచనాలని, పది లక్షలకు పైగా ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని రైతు సంఘాలంటున్నాయి. ఈ పంటనష్టం అంచనాల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సరైన నివేదిక ఇచ్చేలా ముఖ్యమంత్రిగా మీరు చొరవ తీసుకోవాలి. రైతు సంఘాలు చెబుతున్నట్టుగా పదిలక్షలకు పైగా ఎకరాల్లో జరిగిన పంటనష్టానికి, ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం వీలైనంత త్వరగా ప్రకటించాలి. వరితోపాటు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలకు మొంథా తుపానుతో భారీగా నష్టం వాటిల్లింది. తడిసిన వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం కారణంగా అమ్ముకోలేకపోతున్నారు. తేమ శాతం సమస్య వరితోపాటు పత్తి, మొక్కజొన్న పంటల విక్రయానికి అడ్డంకిగా మారింది. అందుకే ప్రభుత్వం ఈ తేమ శాతం విషయంలో ప్రస్తుత నిబంధనలను సడలించాలన్న రైతుల డిమాండును పరిగణలోకి తీసుకోవాలి. ఈ మేరకు తడిసిన పంటలను, రంగుమారిన పంటలను సంబంధిత సంస్థలు కొనుగోలు చేసేс ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే మొంథా తపాను బాధిత మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. తుపాను బాధిత రైతులను ఆదుకునే అంశంతోపాటు, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలకు తగిన పరిహారం లభించేలా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పటిష్టమైన పంటల బీమా పథకాన్ని రూపొందించాలన్న మా డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సరిగా స్పందించకపోతే అన్నదాతల కోసం బిజెపి మరింత విస్తృతంగా క్షేత్రస్థాయి పోరాటాలకు కూడా వెనుకాడ బొమ%అఱ% ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## ఆడపిల్ల పెళ్లికి ఆపన్న హస్తం అందించిన రాజు నాయక్.!!

**10,000 ఆర్థిక సహాయం**



**గోదావరిఖని నవంబర్5 (నినాదం):** జి డి నగర్ ఫంక్షన్ హాల్ లో బాదావత్ అమర్ సింగ్ లలితల ఏకైక కుమార్తె సౌమ్య భూషణ్ ల వివాహాది శుభ కార్యమునకు హాజరై వారికి ఆశీర్వదించి మాజీ సర్పంచ్ దంపతులు లక్ష్మి రాజు నాయక్ 10,000- వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ దంపతులు లక్ష్మీ రాజు నాయక్ తో పాటు పెళ్లికూతురు తల్లిదండ్రులు లలితా అమర్ సింగ్ అనయ్యా, గటయ్యా, రాజు, రాజేష్, వాళ్లు, సరిత, విజయ,కళావతి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**ఆలయ చైర్మన్ దీకొండ భూమేష్ కుమార్**

**కన్నుల పండుగగా సాగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు**



**సుల్తానాబాద్, నవంబర్ 05 (నినాదం):** సత్యనారాయణ స్వామి ఆ శీస్సులు ప్రజలపై ఉం డాలని మాజీ ఎంపిటిసి, ఆలయ చైర్మన్ దీకొండ భూమేష్ కోరారు. సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించిన వారికి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యా లు, కష్టాల నుండి విముక్తి లభిస్తుందని, కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని సాక్షాత్తువిష్ణుమూర్తి నా రదునికి చెప్పినట్టు పురాణాలు చెబుతున్నాయ న్నారు. బుధ వారం సుల్తానాబాద్ మండలం ఐత రాజు పల్లి గ్రామం లోని శ్రీ సీతా రామ చంద్ర స్వా మి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పండగను పుర స్కరించుకొని ఆలయ వేద పండితులు నాగేంద్ర చార్యులు మంత్రోత్సవాలతో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు కన్నుల పండగగా నిర్వహించారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ పవి త్రమైన సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిం చడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, క ష్టాల నుండి విముక్తి లభిస్తుందని, కుటుంబ శ్రే యస్సు కలుగుతుందని సాక్షాత్తు విష్ణుమూర్తి స్వామి నారదునికి చెప్పినట్లు పురాణాలు చెబు తున్నా యని అన్నారు. వ్రతం అనంతరం ఆలయ అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వా మి ప్రసాదం తో పాటు ఆశీర్వదించారు. అనంత రం ఆలయ చైర్మన్, మాజీ ఎంపిటిసి దికొండ భూ మేష్, భూమయ్య ప్రముఖ కాంట్రాక్టర్ ఆధ్వర్యం లో అన్న వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ తో పాటుపాలకమండలి సభ్యులు,ప్రజలు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

## బెస్తపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**మంథని, నవంబర్ 5( నినాదం) :** కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగాదేవి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. బుధవారం మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో గంగాదేవి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగపుత్రుల కుల సంఘం నాయకులు పట్టు వస్త్రాలతో పూల అలంకరణ నిర్వహించి, దీపాలతో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామస్తులతో పాటు పెద్దపెల్లి జిల్లా, మంచిర్యాల జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొని భారీ ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి,(జూబ్లీహిల్స్) నవంబర్ 5.(నినాదం) :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొన్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంక దీపక్ రెడ్డి తరుపున బోరు బండ లో ప్రచారం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రచారం లో పాల్గొన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్తిని గెలిపించాలన్నారు. ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలు చేయకుండా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉప ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.



## బాసరలో కార్తీక పౌర్ణమి ఉత్సవాల అంగరంగ వైభవం

**ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరాలు**



**నిర్మల్ ప్రతినిధి ,(బాసర) నవంబర్ 5.(నినాదం) :** నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంత ఆధ్యాత్మిక వాతావరణంలో కాంతిమంతంగా గా మారింది వేలాది మంది భక్తులు తెల్లవారుజామునంచే గోదావరిలో కార్థిక స్నానాలు చేసి బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు రాష్ట్ర నలు మూలల నుండి ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకున్నారు రాత్రి నిర్వహించిన గంగా హారతి జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఆలయ అర్చకులు వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి నది తీరాన్ని మార్మోగించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతి కి హాజరయ్యారు వేదపండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు గోదావరి తీరమంతా దీప కాంతులతో నిండిపోగా భక్తులు భజనలు హారతులు నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ఏఎస్పి అవినాష్ కుమార్ రాజేష్ మీనా తదితరులు పాల్గొన్నారు





# మత్స్య మాఫియాపై చర్యలేవి.?

## తెర వెనక ఉన్న దెవరు.?



కొంతమంది మత్స్యకారుల సహకారంతో ఆంధ్రా జాలర్లు యథేచ్ఛగా శ్రీవారి సముద్రం చెరువులో చేపల వేట కొనసాగిస్తూ మత్స్య సంపదను దోచుకెళ్తున్నారని ఆవేదన చెందుతున్నారు. నిబంధనలు బేఖాతారు చేస్తూ మర బోట్లకు ఇంజన్లు బిగించి చేపల వేట చేయడంతో నీరు కలుషితమై గతంలో వేల సంఖ్యలో చేపలు చనిపోయిన సందర్భాలున్నాయి. వాటిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. స్థానిక మత్స్యకారులను కులవృత్తులకు సైతం దూరం చేస్తున్నారని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఆంధ్ర మత్స్య మాఫియా పై చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమని వారిపై పాలకులు, అధికా రులు వెంటనే చర్యలు చేపట్టాలంటున్నారు. పలు దినపత్రికలలో మత్స్య సంపదను ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్న వాహనాల ఫోటోలు సైతం ప్రచురితమయ్యాయి. సదరు వాహనాలను కూడా నేటికీ పట్టుకోకపోవడంపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక మంత్రి సహా ప్రభుత్వ పెద్దలు చొరవచూపి ఈ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోని ప్రజల అభద్రత భావాన్ని తొలగించాలని కోరుతున్నారు.



నిబంధనల ప్రకారం దాదాపు 800 మందికి స్కిల్ టెస్ట్ నిర్వహించి సభ్యత్వాలు ఇవ్వాలని ఉన్నా, వాటిని బేఖాతార్ చేస్తూ మాకు సభ్య త్వాలు ఇవ్వక పోవడంతో కోర్టును ఆశ్రయిం చాల్సి వచ్చింది. కోర్టు ఆదేశాలను సైతం పక్కనపెట్టి మాకు సభ్యత్వాలు ఇవ్వకపోవడంతో కులవృత్తులకు దూరమవ్వడమే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నాము

**శేఖర్ కల్వకోల మత్స్యకారుడు**




స్థానిక మత్స్యకారులు అభివృద్ధి చెందాలనే గొప్ప సంకల్పంతో గత ప్రభుత్వ హయాంలో కాకతీ య కాలంనాటి గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి చేప పిల్లలు వదిలి నీలి విప్లవం తెచ్చారు. గత రెండేళ్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేప పిల్లలు వదిలిన దాఖలాలు లేవు. స్థానికంగా ఉన్న మత్స్య కార సొసైటీలు అభివృద్ధి చెందటం, మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావటమే లక్ష్యంగా పనిచేసాం. ఇక్కడి సంపదను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం.

**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ రజిని వాహనాన్ని అడ్డుకున్న దృశ్యం



మత్స్య సంపద విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి గల కారణ మేంటో అంతుచిక్కటంలేదు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో విలేకరులపై దురుసు ప్రవర్తన, అధికారి విధులకు ఆటంకం కలిగించి దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి వారి పైన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి మత్స్య సంపద విషయంలోనే కాక నియోజకవర్గంలో అనేక సమస్యలలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇందుకు బాధ్యులు ఎవరు, సమాధానం చెప్పాల్సింది, అధికారులతో చట్ట ప్రకారంగా పనిచేయాల్సిన బాధ్యత స్థానిక మంత్రి దే, పాలకులు ఎవరైనా నిర్లక్ష్యం విడాలి.

**బాల్ నరసింహ సిపిఐ రాష్ట్ర నేత**



గొడవ సమాచారం అందగానే ఇద్దరు సిబ్బందిని పంపించాము. ఆ సమయంలో మత్స్య శాఖకు సంబంధించిన వ్యక్తులు ఎవరూ లేరు. సొసైటీ వ్యక్తులే కొంతమంది ఉన్నారు. కానీ వాళ్ళ విధివిధానాలు నాకు తెలియదు గొడవలకు పోకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయండని చెప్పాము. కొందరు విలేకరులు ఫోటోలు తీసుకుంటున్నా రని వారిపై దురుసుగా ప్రవర్తించి వాళ్ల విధులకు ఆటంకం కలిగించవద్దని చెప్పడం జరిగింది. వాళ్లు ఫిర్యాదు చేస్తే తాము చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పటం జరిగింది. సాయంకాలం నాలుగు గంటల సమయంలో మత్స్య శాఖ ఏడి వచ్చి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో వివరాలు సరిగ్గా లేకపోవడంతో మళ్లీ రాసి ఇవ్వండి అని చెప్పడం జరిగింది. ఆదివారం కావడంతో ఏడీ తిరిగిరాలేదు, వారి నుండి ఫిర్యాదు అందిన వెంటనే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**రిషికేష్ ఎస్సై కొల్లాపూర్**

# ప్రభుత్వం నెత్తిపై.. రియంబర్స్ బండ..!

**పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు..!**

**ఆరు నెలలుగా జీతాలు లేని అధ్యాపకులు**

**మా వల్ల కాదంటున్న ప్రైవేట్ యజమాన్యాలు..!**

**ఈయన ఈనెల 15న రాష్ట్ర బంద్‌కు పిలుపు**



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 5 నినాదం :** రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. గత ప్రభుత్వం పదేళ్ల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు సరిగా చెల్లించకపోవడంతో ఇప్పుడు తడిసి మోపిడయ్యాయి. రాష్ట్రంలోని దాదాపు 2500 ప్రైవేట్ కళాశాలలో దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీ నర్సింగ్ ఐటిఐ బీఈడీ బీఎడ్ ఇంజనీరింగ్ తదితర కళాశాలలో దాదాపు లక్షమంది అధ్యాపకులు బోధన చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు గత ఆరు నెలల నుంచి యాజమాన్యాలు జీతాలు చెల్లించడం లేదు. దసరాకు ముందు రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు మంత్రులను కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తదితరులతో సమావేశమైన ప్రైవేటు కళాశాల యాజమాన్యాలకు దసరాకు 500 కోట్లు దీపావళికి 500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి పంపించారు. గడిచిన దసరాకు కేవలం 300 కోట్లు బకాయిలిచ్చి చేతులు దులుపుకున్నారు ఇప్పటి వరకు రూపాయి చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు రోడ్డున పడ పరిస్థితి నెలకొన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలలో పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి స్టేట్మెంట్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. అప్పులు తీసుకొచ్చి కళాశాల నడిపించలేమని యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. మంత్రులు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు మరో రెండు నెలలు గడిస్తే మరో సంవత్సరానికి సంబంధించిన బకాయిలు పెరుగుతాయని దాదాపు పదివేల కోట్ల బకాయిలు పెండింగ్ ఉన్నాయని వెంటనే రిలీజ్ చేయకపోతే రోడ్డున పడి విద్యార్థుల జీవితాలు పాడవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతగల ప్రభుత్వంగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించి ఉపాధ్యాయుల విద్యార్థుల జీవితాలను రోడ్డు పాల కాకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఈ నవంబర్ 15 తేదీలోపు విడుదల చేయకపోతే రాష్ట్రానికి బంధు పిలుపునిస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అల్టిమేషన్ జారీ చేసింది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డిమాండ్ చేస్తుంది. బంద్ వల్ల నష్టపోయేది బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులని దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని జేఏసీ ప్రభుత్వ నిలదీస్తుంది. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# కాంగ్రెస్ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 5(నినాదం) :** కాంగ్రెస్ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి పట్టిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బుధవారం రహమత్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ 10ఏండ్ల ప్రజా పాలన అయితే రేవంత్ రెడ్డిది రెండేళ్లుగా విధ్వంసక పాలన కొనసాగుతున్నదని ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు పక్కా అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ కు ప్రజాఆదరణ తగ్గలేదని, ప్రజలకు అండగా నిలిచిన మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతను ఆదరించి ఆశీర్వదించాలని జూబ్లీహిల్స్ ప్రజలను





మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని ఘాటుగా విమర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానకరంగా మాట్లా డిన మంత్రులు మహిళలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ తో పాటు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన కెసిఆర్ బలపరిచిన సునితమ్మను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

NINADAM CINEMA

## గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

**నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్**




రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అరవింద్ కూడా ముందుకు వచ్చి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఓ విలేఖరి ఇటీవల బండ్ల గణెశిష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్థాయి ఉంది అంటూ కౌంటర్ ఇచ్చారు.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డిఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.

## పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు



రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చి బాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శణమివడం గ్యారంటీ.

## అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.

## మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

**టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్**



ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది. అంతేకాకుండా విజయ్ దేవరకొండతో కలిసి రాహుల్ సాంక్రిత్యాన్ దర్శకత్వంలో ఒక పీరియాడిక్ యాక్షన్ ఎంట్టంల్ల÷నర్‌లో నటిస్తోంది. పలు క్రేజీ ప్రాజెక్టులపై చర్చలు కొనసాగుతున్నాయని సినీ వర్గాల సమాచారం.

## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల



వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్ ?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787